మీకుటుంబానికి అధికశక్తినిచ్చేది
అజంతా గ్లూకోజుడి
Phone: OFF-595 RES-580 GRAMS: AJANTA
అజంతా ఫూడక్సు, తాడేపల్లిగూడెం-2 (A.P.)

ఉదయం **
PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

విజయవాడ
బుధవారం
28-5-1980
ANDHRAPATRIKA
Regd H/VJ No.49
FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO
సంపుటం 67
సంచిక : 57
పుటలు : 6
వెల : 35 పైసలు

A Blend of Beauty and Expertise!
The best in contemporary Designs and creations of Fine Styles with Skilled Craftsmanship for your TROPHIES, CASKETS REPLICAS etc
బాపాలాల్ & కం. నగలు చేయువారు, రత్నపురి, మద్రాసు-600 003

అస్సాంలో పలుచోట్ల పెద్దఎత్తున మతకలహాలు

గ్రామాలపై వందలాది ప్రజల దాడి: పోలీసు కాల్పుల్లో 19మంది మృతి

గౌహతి, మే 27

అస్సాంలో, ముఖ్యంగా బ్రహ్మపుత్ర లోయలో పలుచోట మత కలహాలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. గ్రామాలపై వందలాది సంఖ్యలో జనం దాడులు చేసి లూటీలు, గృహదహనాలు జరుపుతున్నారు పోలీసులు మొన్న ఆదివారంనుంచి జరిపిన కాల్పులలో ఇంతవరకు 19 మంది మరణించారు నేడు ఒక్క రోజునే ఏడుగురు మృతిచెందారు. ఇంతకాలం శాంతియుతంగా జరిగిన అస్సాం ఉద్యమం ఇప్పుడు హింసాయుతపంథాన పడింది.

అస్సాంలోని మైనారిటీ విద్యార్థుల సంఘం ప్రతిగా ప్రారంభించినఆందోళనసందర్భంగాబ్రహ్మపుత్రలోయలోని నౌగాంగ్,కామరూప్ జిల్లాలలో మతకలహాలు చెలరేగాయి.భారీఎత్తున సాగిన ఈ మత కల్లోలాలకు ఆజ్యం పోయడానికి పోలీసులు నేడు జరిపిన కాల్పులలో ఏడుగురు మరణించారు.

12 మందికి పైగా గాయపడినారు.

అల్లరులకు దిగిన మూకలు ఎంపిక చేసిన గృహాలు పెక్కింటిని తగులబెట్టారని అధికార సమాచారం మనుసరించి తెలుస్తున్నది.

గోలాఘాట్ నగాన్ మూడు జిల్లాలలో రెండు పెద్ద మత వర్గాల మధ్య జరిగిన కొట్లాటలు లోపు పోలీసు కాల్పులలోను మరణించిన వారి సంఖ్య 19 కి చేరింది. బాంగ్లాదేశీయులు మాజీ పాకిస్తానీయులు ఎక్కువగా ఉన్న ప్రాంతమిది.

నౌగాంగ్ జిల్లాలోని జఖలంకి వద్ద పూరే గింపుపై ఒక వ్యక్తి నిన్న కొన్ని బాణులు కాల్పులు జరిపినందున 20 మందికి గాయాలయాయి.

నౌగాంగ్, గోల్పారా జిల్లాలలో ఏడు పట్టణాలలో నిరవధిక కర్ఫ్యూ విధించారు.

సివిల్ అధికారులకు సహాయ భూతంగా సైన్యాలను పిలిచారు. శాంతి భద్రతల పరిస్థితి ఏ క్షణానయినా ప్రమాదకరంగా తయారయేట్టు ఉన్నదని అధికార ప్రతినిధి ఒకరు వర్ణించారు.

గృహదహనాలు

గౌహతి, మే 27 : గోల్పారా జిల్లాలో గృహదహనాలు 60 చోట్ల జరిగినట్లు తెలుస్తున్నది. ధరాంగ్ జిల్లాలో పెక్కుచోట్ల గృహదహనాలు దోపిడీలు—కొట్లాటలు జరిగాయని తెలుస్తున్నది. వందలాది మంది నిర్వాసితులయారు. గృహదహనాలవల్ల పెక్కుమంది పరిసర ప్రాంతాలలో తలదాచుకోవడానికి పోయారు.

అల్లరులకు గురయిన ప్రాంతాలలో నేడు పూరేగింపులను నిషేధిస్తూ ఉత్తర్వులు చేశారు.

గృహ దహనాలవల్ల నష్టపోయినవారికి సహాయాన్ని మంజూరు చేయాలని సాధ్యమైనంత సహాయాన్ని సమకూర్చాలని జిల్లా అధికారులను ప్రభుత్వం కోరింది.

రాష్ట్రంలోని ఏడు కాంగ్రెసు (ఐ) యేతర పార్టీల నాయకులు దుర్మార్గ కాండను ఖండించారు. ప్రజలు శాంతిని నెలకొల్పాలని వివిధ వర్గాల మధ్య సామరస్యాన్ని పునరుద్ధరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

మైనారిటీ వ్యవస్థ పేరిట ప్రారంభమైన దుర్మార్గ పూరిత ప్రతి ఉద్యమాన్ని ఎదుర్కొనడంలో ప్రజలు కలసికట్టుగా శాంతియుతంగా వ్యవహరించాలని అస్సాం గణ సంగ్రామ పరిషత్, వారు విజ్ఞప్తి చేశారు.

నేడు ఏడవ రోజున కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, తదితర కార్యాలయాలు బ్యాంకులు, తంతి తపాలా కార్యాలయాలు పనిచేయలేదు.

ఆదివారంరాత్రిగాంధి అస్సాంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన మత కలహాలలో, గృహదహనాలలో, పోలీసు కాల్పులలో 19 మంది మరణించారు.

నౌగాంగ్ జిల్లాలో పోలీసు కాల్పుల వల్ల అయిదుగురు మరణించారని అధికార సమాచారం తెలియజేస్తున్నది.

నిన్న పోలీసులు జరిపిన కాల్పులలో ఏడుగురు మరణించారు.

పోలీసు కాల్పులలోనూ గృహ దహనాలలోను 50 మందికిపైగా గాయపడ్డారు.

అల్లరులకు దిగిన ఉద్రిక్తులయిన గుంపులను చెదరగొట్టడానికి పోలీసులు పెక్కు బారులు కాల్పులు సాగించారు.

వందలాదిమంది గ్రామాలను ధ్వంసం చేసి ఇండ్లలోని వారిపై దాడిచేసి, వారి ఇండ్లకు నిప్పుపెడుతున్నారు.

కామరూప్, నౌగాంగ్, గోల్పారా జిల్లాలలో పరిస్థితి ఉద్రిక్తంగా ఉంది.



జవహర్‌లాల్ నెహ్రూకు భారత జాతి ప్రేమాంజలి

న్యూఢిల్లీ, మే 27 : ఆధునిక భారత దేశ నిర్మాత అయిన జవహర్‌లాల్ నెహ్రూ పదహారవ వర్ధంతి సందర్భంగా భారత జాతి నేడు ఆయనను ఆప్యాయంగా స్మరించుకున్నది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, తమ మంత్రివర్గ సహచరులతో కొండరిలో కనీ నెహ్రూ సమాధి అయిన శాంతివనానికి నేటి ఉదయం వెళ్లి పుష్పాంజలి సమర్పించారు.

ప్రశాంత వాతావరణంలో, వివిధ మత గ్రంథాల పఠనం జరుగుతూ ఉంటే వారు కీర్తిశేషుడయిన మహా నాయకుని స్మృతిపట్ల గౌరవసూచకంగా తలలు వంచి నిలిచారు.

భారత దేశపు తొలి ప్రధానికి తమ భక్త్యంజలి సమర్పించడానికి అసంఖ్యాకంగా పురుషులు, స్త్రీలు, పిల్లలు శాంతివనం సందర్శించారు.

రాజధానికి నేడు జరిగిన పెక్కురు సభలకి నెహ్రూ దూరదృష్టిని, రాజనీతిజ్ఞతను పేర్కొన్నారు.

తీన్‌మూర్తి భవన్‌లోని నెహ్రూ స్మారక మ్యూజియంలో కొత్తగా రూపొందించిన రెండు ఎగ్జిబిషన్లు నిర్వాటు చేశారు. ఇందులో క్విట్ ఇండియా ఉద్యమానికి సంబంధించిన బొమ్మలు, వార్తల పోటో కాపీలున్నాయి.

ప్రధానిగా ఉన్నప్పుడు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూకు విదేశాలనుంచి, మరి దేశం నుంచి వచ్చిన ప్రముఖులనుంచి అభించిన బహుమతులు కూడా ప్రదర్శించబడ్డాయి.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 27 :

నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత

విజయవాడ	102.6 డిగ్రీల సెంటిగ్రేడ్	
గుంటూరు	108	"
ఏలూరు	111.5	"
గుడివాడ	100	"

నాటు బాంబుల ముఠా అరెస్టు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

విజయవాడ, మే 27: ఇక్కడి నైనవరం గేటు సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురు వ్యక్తులను రెండవటౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టరు శ్రీ లక్ష్మయ్య గత రాత్రి అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారివద్ద నుంచి 15 నాటు బాంబులు స్వాధీనపరచుకొన్నారు.

అరెస్టు అయిన వారి పేర్లు పాపాజి [55] పాపాలాల్ [పాపాజి కుమారుడు—20 దోండ్యా [40],

అరెస్టు చేసిన వారిని జుడిషియల్ కస్టడీకి పంపారు.

దోపిడీముఠా అరెసు

వివిధ ప్రాంతాలలో దోపిడీలలో సంబంధం ఉన్నదనే అనుమానంపై రాజస్థాన్ బిహార్, గుజరాత్ రాష్ట్రాలకు చెందిన 20 మంది ముఠాను పోలీసులు గత రాత్రి విజయవాడ పట్టణంలోను, తాలూకాలోను అరెస్టు చేశారు. వారివద్ద నుంచి టు. 8 పేలు పైగా విలువ గల సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు క్రయిమ్ పోలీసులు చెప్పారు. వాటిలో అధిక భాగం చెడి సామగ్రి.

అరెస్టు అయిన వారిలో 19 మంది స్త్రీలు, ఒక పురుషుడు ఉన్నారు.

అరెస్టు చేసిన వారిని జ్యుడిషియల్ కస్టడీకి పంపారు.

రాజమండ్రిలో అగ్నిప్రమాదం

రాజమండ్రి, మే 27 : నేటి ఉదయం ఇక్కడ ఆంధ్ర నగర్‌లో 15 తాటాకుఇండ్లు భస్మీపటలమయినాయి. 35 మంది అగ్ని నిర్వాసితులయినారని అధికార వర్గాలు తెలిపాయి. [స్వ.వి]

శ్రీ వెంకటరావు చెప్పారు.

నేడు 6 రాష్ట్రాల్లో 861 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్

న్యూఢిల్లీ, మే 27: రేపు తొలిదశలో జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో 11 కోట్ల మంది వోటర్లు ఆరు రాష్ట్రాలలో 861 స్థానాల్లో 5920 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని తేలుస్తారు.

విపరీతమైన ఎండ వేడిమి కారణాన మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు,ఉత్తర ప్రదేశ్‌లతో పోలింగ్ ఉదయం 7.30 కు ఆరంభమై సాయంత్రం 4.30 కు ముగుస్తుంది. మహారాష్ట్ర, గుజరాత్‌లలో పోలింగ్ ఉదయం 8, సాయంత్రం 5 గంటలకుమధ్య జరుగుతుంది.

రేపటి పోలింగ్‌లో — గుజరాత్‌లోని 94 నియోజక వర్గాల్లో 497 అభ్యర్థులు న్నారు. మధ్యప్రదేశ్‌లోని 183 నియోజక వర్గాల్లో 1133 మంది అభ్యర్థులున్నారు. మహారాష్ట్రలోని 138 నియోజక వర్గాలలో 660 మంది ఉన్నారు. రాజస్థాన్‌లోని 105 స్థానాల్లో 712 మంది ఉన్నారు. తమిళనాడులోని 114 స్థానాల్లో 484 మంది, ఉత్తరప్రదేశ్‌లోని 227 స్థానాల్లో 2434 మంది అభ్యర్థులు ఉన్నారు.

రంగంలో 5 గురు మాజీ ముఖ్యమంత్రులు

రేపు భవితవ్యం తేలే అభ్యర్థులలో విదుగురు మాజీ ముఖ్యమంత్రులు— శ్రీయుతులు శరద్‌పవార్ [మహారాష్ట్ర] బైరాన్‌సింగ్‌శేఖావత్, హరిదేవ్‌జోషి[రాజస్థాన్] బాబూభాయ్ పటేల్ [గుజరాత్] కైలాష్ జోషి [మధ్యప్రదేశ్] ఉన్నారు.

గుజరాత్‌లో మజర్మతి మంత్రి పోటీ చేస్తున్న శ్రీ బాబూభాయ్‌పటేల్ కాక ఆయన మంత్రివర్గ సహచరులిద్దరు— శ్రీయుత హుమాయిన్‌ఆచార్య [భారతీయ జనతా] జనాఘడ్ నుండి, శ్రీ చందుభాయ్‌దేశ్‌ముఖ్ [జనతాపార్టీ] రాజ్‌కోట్ నుండి పోటీ చేస్తున్నారు.

మహారాష్ట్రలో రేపు 22 మాజీ మంత్రుల భవితవ్యం కూడా తేలుతుంది. మాజీ సభాపతి శ్రీ డి. ఎస్. దేశాయి, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వసంతరావుపాటిల్, సతీమణి శ్రీమతి శాలినిపాటిల్ [కాంగ్రెసు (ఐ)] శ్రీ దౌలత్‌రావ్‌ధాకనే [రాష్ట్ర జనతా అధ్యక్షులు] కూడా రేపటి పోలింగ్‌లో ఉన్నారు.

రాజస్థాన్‌లో భారతీయ జనతా అధ్యక్షుడు శ్రీ శేఖావత్ కోటా జిల్లాలోని చాంద్రా నియోజక వర్గంలో కాంగ్రెసు (ఐ) అభ్యర్థి శ్రీ రామ్‌ప్రసాద్‌మీనాలో ముక్కోణపు పోటీలో ఉన్నారు. బన్సారా నియోజక వర్గంలో శ్రీ జోషి జనతా [పరివార్] అభ్యర్థి శ్రీ కైలాస్ కపూర్, భారతీయ జనతా అధ్యక్షుడు శ్రీ పత్‌రాయ్‌లతో 7 గురు అభ్యర్థుల మధ్య పోటీ చేస్తున్నారు.

ఉత్తరప్రదేశ్‌లోపు 3.12 కోట్ల మంది వోటర్లు పాలింగ్‌లో పాల్గొంటారు. అందు 1.44 కోట్ల మంది మహిళలు, గిరిజన మరియు నియోజక వర్గాలన్నిటిలోను రేపే పోలింగ్

(మిగతా 2 వ పేజీలో)

నేడు పోలింగ్ జరుగుతున్న అసెంబ్లీ నియోజక వర్గాలు

న్యూఢిల్లీ, మే 27 : ఆరు రాష్ట్రాలలోని 861 శాసనసభ నియోజకవర్గాలలో రేపుపోలింగ్ జరుగుతున్నది. ఈ నియోజక వర్గాలలో మొత్తం 5920 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఇందుకుసంబంధించిన వివరాలను దిగువపట్టికలో చూడవచ్చు.

వ.సం.	రాష్ట్రం పేరు	మొత్తం నియోజకవర్గాలు	పోలింగ్‌జరుగనున్న నియోజకవర్గాలు	మొత్తం అభ్యర్థులు	వోటర్లు [కోట్లలో]
1]	గుజరాత్.	182	94	497	1.27
2]	మధ్యప్రదేశ్.	320	183	1,133	1.30
3]	మహారాష్ట్ర	288	138	660	0.37
4]	రాజస్థాన్.	200	105	712	0.94
5]	తమిళనాడు.	234	114	484	1.40
6]	ఉత్తరప్రదేశ్.	425	227	2,434	3.12
	మొత్తం:—	1,649	861	5,920	11.40



కళాదర్శనం

మా పార్టీ ప్రచారానికి డబ్బు లేదు, వాహనాలు లేవు! ఏ దైనా లేపనం మంత్రించి ఇస్తే అది కాళ్లకు రానుకుని ప్రయాణం చేసి, ప్రచారం చేస్తాను!....

మధ్యప్రదేశ్‌లో పోలింగ్‌పై ఎండలు, నీటికొరత ప్రభావం?

భోపాల్, మే 27 : మధ్యప్రదేశ్ లోని సగటు లోని విధత పోలింగ్‌లో 183 నియోజక వర్గాలలో పోటీపడుతున్న ఉత్సవం రేపు తుదిమెట్టు. ఈ 183 నియోజకవర్గాలలోను మాజీ ముఖ్యమంత్రి శ్రీ కైలాష్ జోషి [బి. జె. పి.] పోటీ చేస్తున్నారు ఆయన ఉజ్జయినీ[కాంగ్రెస్ (ఐ)], ఫిలిం నటియిత విటల్‌రావు నగోర్ చాంద్రా [కాంగ్రెస్ (ఐ)] నుంచి 1133 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

7174330 మంది స్త్రీలు మరి 14444093 మంది వోటర్లు 18091 పోలింగ్ కేంద్రాలలో రేపు తమ వోటింగ్ హక్కును వినియోగించుకోనున్నారు.

ఇందిరా కాంగ్రెస్ అన్ని స్థానాలకు అభ్యర్థులను నిలబెట్టింది. భారతీయ జనతాపార్టీ 177 స్థానాలకు, లోక్‌దళ్ [చరణ్‌సింగ్] 108 స్థానాలకు, జనతా [ఎస్.] పార్టీ 64 స్థానాలకు, కాంగ్రెస్ యు 45 సి. పి. ఐ. 29 స్థానాలకు, జనతా [రాజనారాయణ్] 21 స్థానాలకు సి. పి. ఎం. నాలుగు స్థానాలకు పోటీ చేస్తున్నారు. 502 మంది ఇండిపెండెంట్లు కూడా రంగంలో వున్నారు.

శ్రీ కైలాష్ జోషి బాగ్లి నియోజక వర్గంలో మరోసల్సారి పోటీని ఎదుర్కొంటున్నారు. బోబూరాలో శ్రీ అర్జున్‌ఖాన్ [జనతా] నుంచి పోటీ చేస్తున్నారు.

ఇందిరా కాంగ్రెస్ నాయకులు, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ అర్జున్‌సింగ్ పోటీలో ఉన్నారు. అంతా ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొనారు కనుక అయితే వోటర్లకొరత ఎంతనీటి సమస్యలున్నా, నిప్పుల సమస్యలు తేలిపోయాయి.

కూర్చుకొనుటానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొంటున్నారు. గిరిజన జిల్లా అయిన బస్తర్‌లో చాలా పోలింగ్ కేంద్రాలకు లోతట్టు గ్రామాలలో పున్నారులు పోలింగ్ బృందాలు అరుదుగా అరుదుగా ప్రతిపక్ష ఆధిపత్యం ఉన్న సొరుగుల షిరాలు నెంబరాగా ఉన్నాయి.

పేరేచర్ల అడవులలో మరి ముగ్గురి పట్టివేత?

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు, మే 27 : పేరేచర్ల అడవులలో మరి ఇద్దరిని అదివారంనాడు రాజస్థాన్ పోలీసులు గుంటూరు పోలీసుల సహకారంతో అరెస్టు చేసి తీసుకు వెళ్లినట్లు తెలిసింది. వీరిలో ఒకరు ప్రజల నిమిత్తం పట్టుబడినారని తెలుస్తున్నది. నిన్న హత్యలకు, దోపిడీ పరిణామం ఉద్దేశమో అన్న అనుమానం స్థానాలలోనే నిమగ్నమయి వున్నారు. ఎవరిని అరెస్టు చేయలేదు. మాంటాపద్ద ఖరీదయిన సామగ్రి కూడా లేదు. నిజతనం చూపుతూలు, సాత్ త్వేరి విశ్వాసం.

నిన్నటి పోలింగ్ సందర్భంగా ఆదివారం రాత్రి పట్టుబడిన వారేమి కేవలం ప్రశ్నించి విషయాలు తెలుసుకొనటం బట్టలు పోగ్రతలే ఉన్నాయి.

మొగళ్లపల్లి, చింతగ్రామాల్లో 376 ఇళ్లు దగ్ధం

భద్రాచలం,మే 27 : ఇక్కడకు 60 కి. మీ. దూరంలోని చర్ల మండలానికి మొగళ్లపల్లి, చింత గ్రామాలలో వేరు వేరు వేరుగా ఘోర అగ్ని ప్రమాదంలో, 376 ఇండ్లు తగలబడి బూడిద అయిపోయినవి.

ఈ ప్రమాదంలో మంటలు ఒక్క పూరిటి కూడా మిగల్చకుండా అన్ని ఇండ్లనూ బుగ్గి చేసింది. అనేక పశువులూ, కోళ్లు నెమ్మదైన పెంపుడు పక్షులూ కూడా అగ్నిలో ఆహుతి అయినవి. అయితే మనుషులు ప్రాణాలకుమాత్రం ఇంత వరకు ఎట్టి నష్టమూ వార్త లేదు. అన్ని మొత్తం రు. 20 లక్షలు పైగా ఉంటుంది. తగులబడిన ఇండ్లు ఒకదాని పక్కన మధ్య తరగతి కుటుంబాలవి వారి ఇండ్ల వద్ద నిలువకాయల నిల్వలన్నీ దగ్ధం అయినట్లు పూహించబడుటంలో యీ నష్టం అధికం, వేయబడింది.

యాత్రికి లోపం వలన గ్రామాలు అగ్ని మాపక శకటం అదుపాలేకపోయింది. ఇల్లెందునుంచి వచ్చిన ఫైర్‌ఇంజన్ దీయం కాలం దాటా చేరుకొనలేకపోయింది.

నేడు కలెక్టరు శ్రీ ఎ. రాయలక్ష్మణ్, పోలీసు డెప్యూటీ సూపరింటెండెంటు శ్రీ రాజశేఖరు నేడు హా హా సూటిన చర్లచేరుకున్నారు. 500 స్థైగా కుటుంబాలు నిర్వాసితులయ్యాయి.

మరోక అగ్ని ప్రమాదంలో మమారు 50 ఇండ్లు [పాలిజనవాడ] నిన్న తగులబడినవి. నష్టం ఒక లక్షరూపాయలు అనిలెంచనా. ఆ అంగడిదు రాత్రా పిల్లలు గ్రామం మధ్య నిన్న సుమారుగా 1గంటకు ఇది జరిగింది.

గోదావరిలో మునిగి యువకుని మృతి

నాగార్జున గ్రామాన బ్రాంకులో వస్త్రాన్ని పోడుచుని చూడ ఇటి వచ్చిన 20 ఏళ్ల యువకుడు, నిన్న సాయంకాలం గోదావరిలో మునిగిపోయాడు. [స్వ.వి.]

ముగ్గురు ఎం. ఎల్. ఏల ఆరోపణ

అసమ్మతివర్గానికి కాంగ్రెసు(ఐ) వ్యతిరేక శక్తుల ప్రోద్బలం

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, మే 27: రాష్ట్రంలో అసమ్మతివర్గం శాసన సభ్యులకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని ఇందిరా కాంగ్రెసును వ్యతిరేకించే శక్తుల ప్రోద్బలం లభిస్తున్నట్లు ముగ్గురు ఇందిరాకాంగ్రెస్ శాసన సభ్యులు ఒక సంయుక్త ప్రకటనలో ఆరోపించారు.

శ్రీయుతులు పి. ఈశ్వరరెడ్డి, ఎస్.సి. వెంకటేశ్వరచౌదరి, డి. వెంకటరెడ్డి మంగళవారం ఒక పత్రికా ప్రకటనలో పై విధంగా ఆరోపించారు. లేగిన సమితులలో ఈ విషయానికి సంబంధించిన సాక్ష్యాధారాలను సాధ్యమైనంత త్వరగానే సమర్పించగలమన్నారు.

అధికార దాహం తీర్చుకోవడానికి రాష్ట్ర ఇందిరా కాంగ్రెసు రాజకీయాలలో అసమ్మతి వర్గం వారు ధనాన్ని కుమ్మరిస్తున్నారని ప్రధాన పెడుతున్నారని , దానిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పై శాసన సభ్యులు పేర్కొన్నారు. అసమ్మతి వర్గం కార్యకలాపాలను క్రమ శిక్షణ గల పార్టీ కార్యకర్తలు మొగ్గలోనే తుంచి వేయాలని వారు కోరారు.

పార్టీ ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని అసమ్మతి వర్గం వారిపై తగిన చర్య తీసుకోవాలని వారు పార్టీ అధిష్ఠాన వర్గాన్ని కోరుతున్నారు.

మాస్కో ఒలింపిక్స్‌లో 85 దేశాల పోటీ

హేగ్, స్విట్జర్‌లాండ్ మే 27 : మాస్కోలో జరిగే ఒలింపిక్సు 1980 లో పాల్గొంటున్నాయి 85 దేశాలు పాల్గొంటున్నాయి అని ఇక్కడి అధికారులు చెప్పారు.

మహారాష్ట్రను విడగొట్టే యోచన

నాగపూర్, మే 27: మహారాష్ట్రను మూడు పరిపాలనా విభాగాలుగా విడగొట్టి స్వయం పాలన కల్పించే ప్రతిపాదన ఏదీ లేదని మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జనతా పార్టీ నాయకుడు శ్రీ వసంత్‌దాదా పాటిల్ అన్నారు. ఈ విధంగా ఆయన చెప్పారు.

నాగార్జున సాగర్ కుడి కాలువ పనులు ఆగిపోయాయి

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

నాగార్జున సాగర్, మే 27: నాగార్జున సాగర్ కుడి కాలువ పనులు ఆగిపోయాయి. ఈ పనులు చేపట్టిన కాంట్రాక్టు సంస్థ ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటోంది

ప్రకటన

డ్రా పలితములు

శ్రీ లక్ష్మీ ఫైనాన్సు కార్పొరేషన్, కెనాల్ రోడ్, విజయవాడ—1. ది. 26.5.80న జరిగిన 65 వ డ్రాలో బహుమతి పొందిన నెంబర్లు 1198 మరియు 956. బహుమతి రు. 311—00 అ.

ఏజెంటు కావలెను

క్యాలెండరు ఏజెంటు కావలెను. సాంపిలు అల్పం ఉచితం సంప్రదించండి.
Mahesankari Offset Printers
Post Box 46
Sivakasi-626213

అమ్మకం

బందరు సివారు గుండుపాలెంవద్ద 5 ఎకరముల పొలము ఇనుకురూరుపేటలో 50 సెంట్ల ఇళ్ల స్థలము అమ్మబడును.
షేక్ జహీరుద్దిన్, అసిస్టెంటు ట్రాఫిక్ మేనేజరు, రీజినల్ మేనేజరు ఆఫీసు, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. విజయవాడ—2.

EDUCATIONAL

సిల్వర్ జూబిలీ Govt కాలేజి, కర్నూలు.
ఎంట్రన్స్: M.B.A/CA
ఎంట్రన్స్: LAW/B.Ed.
ఎంట్రన్స్: P. G. కోర్సులకు
ఎంట్రన్స్: Banks, Staff Selection Exams.
డైరెక్టుగా 1వం.లో B A./B Com పరీక్షలకు
వసేదు కామర్స్ కాలేజి, బృందావన్ గార్డన్స్, గుంటూరు—6.

ప్రకటన

ది. 21.5.80 న వీరాల గవర్నమెంటు హాస్పిటల్‌లో ఆడపాల ప్రసిల [వయసు 18 సం.త్సరములు] అనునామె చనిపోయినది. తన తండ్రి రామలు అని, తెనాలి గంగానమ్మ పేటలో వుంటున్నట్లు నూ తెలిసినది. ఆమె బంధువులు ఎవరైనా వారే పై విషయములో వీరాల సర్కిల్ యిన్‌స్పెక్టరును కలిసికొని వివరములు తెలిసికొనగోరుచున్నాము. ఇట్లు, కవురుపాలెం సబ్ ఇన్‌స్పెక్టరు.

ప్రకటన

వివేకానంద గురుకుల విద్యాలయము
Recognised Residential
Gurukula High School
పమోదరం(పోస్టు), కర్నూలు (జిల్లా) ఎ.పి
1980 జూన్ 1వతేదీనుంచి ప్రవేశాలు అరంభమవును.
1నుంచి 6 వరకు 8వ తరగతిలోని సీట్లు గలవు. 7,9,10తరగతులలోసీట్లు లేవు.
చక్కని వాస్తవం వసతి కలదు.
Formal & Non Formal విద్యాబోధన పాఠ్యపుస్తకములు.
ఫీజు వివరములకు: ప్రవేశ అర్హతలేవి, వయసు నిండిన విద్యార్థులకు వయసుకు తగిన విద్య ప్రమాణాన్ని సాధించే విషయముల సమాచారమునిచ్చి వివరించబడును.
ఏరువు వేంకటరెడ్డి, B.A., B.T.
హెడ్‌మాస్టర్ అండ్ కరస్పాండెంట్.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
వెలగలేరు (కృష్ణాజిల్లా)
నోటీసు

ఇందువారాలవారిని సంబంధిత వ్యక్తులందరికీ తెలియజేయునది - వీరందరూ వెలగలేరులో మా బ్రాంచి డిపాజిట్ ఏజంటుగా పనిచేసిన శ్రీ గార్లపాటి వెంకటేశ్వరరావు తండ్రి జమలయ్య 31—3—1980 తేదీ వరకు పనిచేసినాడు అందరికీ మా బ్యాంకు తరపున పై వ్యక్తితో ఎట్టిలావాదేవీలు జరపరాదని విజ్ఞప్తి చేయుచున్నాము.
(సం) వై. గుజ్జువారా. జి.
(బ్రాంచి మేనేజరు
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
వెలగలేరు (కృష్ణా జిల్లా)

కావలెను

N. T. A. T. College
Kaza, Mangalagiri Tq Guntur Dt
(Regd by Govt. No. 107/79)
నిరుద్యోగులకు చక్కని వదవకాలను, జీతములను, పోస్టులను, పుస్తకములు ఉచితముగా ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ బోర్డు జాబ్ ఎడ్యుకేషన్‌వారిచే నిర్వహించబడు పరీక్షలకు [టంకు సంగ్ పొందుటకు శ్రీ [illegible] అభ్యర్థులు అవసరాలు. శిక్షణ 2 నెలలు. క్లాసు కాలమునకు రు.80లు పైబడినవారు చెల్లించబడును. ఎంట్రెన్స్ స్కాలర్‌షిప్ రు 150 లు భరించబడును విద్యార్హత: 7th Pass Degree pass or failed) వయసు 15 సం.ల నుండి 32 సం.ల వరకు. పోస్టులు పనులకనుగుణంగా కూడా శిక్షణనిలదు. ఈ పథకములో పాల్గొనువారు, వ్యవసాయ శాఖలవుండు, సర్కార్ ప్యాక్టరీలు యుండు. ఫీల్డ్‌మాన్, ఫీల్డ్ అసిస్టెంట్, ఫీల్డ్ సూపర్‌వైజర్, [illegible] ఉద్యోగములు [illegible] వరకు [illegible] 15 తేదీలోగా [illegible] ఎం. ఓ. ద్వారా పంపించి పొందవచ్చును. ప్రిన్సిపాల్,

శ్రీమతి గాంధీ ప్రకటన

ప్రతి కుటుంబంలో కనీసం ఒకరికి ఉద్యోగం సమకూర్చే పథకం అమలు

కాన్పూరు, మే 27 : ప్రతి కుటుంబంలోను కనీసం ఒక్కరికి ఉపాధి సమకూర్చడానికి మహారాష్ట్రలో ఉన్న పథకం మాదిరి పథకం ప్రతి రాష్ట్రంలోను ప్రారంభించబడుతుందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు ప్రకటించారు.

ప్రయోగాత్మకంగా మహారాష్ట్రలో చేపట్టిన ఈ పథకం విజయవంతం అయిందని ఆమె తెలిపారు.

శాసనసభా ఎన్నికలకు పోలింగ్ తొలి దశ ప్రారంభం కావడానికి ఇరవయినాలుగు గంటలు కూడా వ్యవధి లేని పరిస్థితిలో నేడామె తమ పార్టీ కోసం ప్రచారం చేస్తూ, దేశం పురోగమించాలంటే జాతీయుపన్ని క్యానికి ప్రాముఖ్యత నివ్వడం అవసరమని దేశంలో తమకు స్థానం లేదని అల్పసంఖ్యాక వర్గాల వారు భావిస్తే ప్రగతి అసాధ్యమని శ్రీమతి గాంధి పునరుద్ఘాటించారు.

కాన్పూరు ఖారు ప్రాంతమయిన లక్నాగంజ్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో [పసంగిస్తూ దారిద్ర్యాన్ని నిర్మూలించాలన్న ఆకాంక్ష జనతా పార్టీ నాయకులకులేదనీ, అందువల్లనే వారు కాంగ్రెస్ [ఐ] ని వ్యతిరేకిస్తున్నారని ఆమె ఆరోపించారు.

లుధియానాలో ఒక ఎన్నికల ప్రచార సభలో [పసంగిస్తూ, లోక్‌దళ్ దేశంలో కులతత్వాన్ని రెచ్చగొడుతున్నదని శ్రీమతి గాంధి విమర్శించారు.

గుంటూరు పళ్లమార్కెట్‌లో అగ్నిప్రమాదం: స్వల్ప నష్టంతో మంటల అదుపు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు, మే 27: మంగళవారం ఇదయం గుంటూరు పళ్ల మార్కెట్ వద్ద మూడవ అంతస్తు పై అగ్నిప్రమాదం సంభవించి పది వేలకు పైగా మామిడి పళ్లు దాదాపు 30 అరటి గెలలు దగ్ధమయ్యాయి. అగ్ని మాపక దళం వారు వెంటనే చర్య తీసుకొన్నందువల్ల హెక్టరు పళ్ల మార్కెట్టు, భవనం కింది అంతస్తులు అగ్ని నుంచి కాపాడబడినవని లేక పోతే విజయవాడ కేదారేశ్వరపేట అంతటి ప్రమాదం జరిగి ఉండేదని భావించబడుతున్నది

సర్వశ్రీ వనపోవరన్, రహమాన్, వెంకబాబ్ది ఆధ్వర్యాన మూడు అగ్నిమాపక శకటాలు వెళ్లి మంటలను ఆర్పివేశాయి. నెహ్రూనగర్‌లో కూడా అగ్ని ప్రమాదం జరిగింది.

వరహాలు బాబుకు తునిలో సన్మానం

తుని, మే 27 : ఆంధ్రప్రదేశ్ మార్కెటింగ్ సలహా మండలి సభ్యులుగా శ్రీ రాజావత్సవాయి వరహా నరసింహరాజు [వరహాలు బాబు] ఎన్నికయిన సందర్భంగా తుని పట్టణ వ్యాపార సంఘం సన్మానం చేసింది.

సన్మాన సభకు మున్సిపల్ కమిషనర్ శ్రీ దీనదయాల్ అధ్యక్షత వహించారు.

వేదపండితులు ఆశీర్వచనానంతరం వ్యాపార సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వి. ఎస్. సోమయాజులు శ్రీ వరహాలు బాబుకు పూలమాలవేసి, సూతన వస్త్రమంతరం బహూకరించారు.

కార్మిక నాయకుడు శ్రీ కర్రి సత్యనారాయణ సన్మాన పత్రం సమర్పించారు

వ్యాపార సంఘం అధ్యక్షుడు శ్రీ పెనమత్స జగన్నాథం కూడా సభకు విచ్చేసారు.

ఇంజి ఎల సంఘాలవారు, శ్రీ వరహాలుబాబును సత్కరించారు.

శ్రీ సి. హెచ్. నాగరాజు వందన సమర్పణ చేశారు.

మే చివరకి కాల్వలకు నీరు విడుదల చేయాలని విజ్ఞప్తి

బందరు, మే 27 : కృష్ణా జిల్లాలోని, బందరు, బంటుమిల్లి తాలూకాల్లో రైతులు సార్వాంటుకు ఆకుమళ్ళు పోసే తరుణం వస్తున్నందువల్ల, అయితే ప్రభుత్వం, తన మామూలు విధానంలో జూన్‌లో కాలువలకు నీరు వదులుతారని తెలుస్తున్నదని, దీని వల్ల రైతులు నష్ట పోవడం జరుగుతుందని, అందుచేత మే నెలాఖరునాటికి కాలువల వదిలి నట్లయితేనే సార్వా పంటకు వూడ్చులు ముందు వూడ్చితేనే తప్ప తరువాత దాన్ని వూడ్చేందుకు అదను తప్పుతుందని, అదును తప్పకుండా సమయానికి వూడ్చివప్పుడు రైతులు దాన్ని లేటు కావడం, పంట దిగుబడి తగ్గి రైతాంగం నష్టపోయే అవకాశాలుంటాయని, ఈ సాదకబాధకాలు పల్లిక్ వర్క్సు వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే పరిశీలించి మే నెలాఖరునాటికి మెయిన్ కాలువలు, బ్రాంచి కాలువలకు నీరు వదిలేందుకు చర్యలు తీసుకోవల్సిందిగా కృష్ణా జిల్లా ఇందిరా కాంగ్రెస్ నాయకులు [illegible] యార్లగడ్డ బలరామమూర్తి, అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. [స్వ.వి]

బ్రాహ్మణులకు విశేష స్థలములకై కృషి

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు, మే 27 : గత ఆదివారంనాడు సుండరిపురంలోని శ్రీ పోదండ రామస్వామి వారి మందిరంలో జరిగిన గుంటూరు బ్రాహ్మణ పరిషత్ సమావేశంలో సహకార సంఘముల ద్వారా బ్రాహ్మణులకు విశేష స్థలములు సేకరించవలసిన అవశ్యకత గురించి శ్రీ సి. వెంకటేశ్వరరావు, వహిక తమ్మిశ్రకరంగా బ్రాహ్మణులు నిర్వర్తించవలసిన ధర్మములను గురించి శ్రీ అప్పంరాజ సత్యనారాయణరావు ప్రసంగించారు.

శ్రీ గుండిమెడ నారాయణరావు సభకు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ వావులూరు నాను దేవరత్నం, సంఘ కార్య కలాపాలను సమీక్షించారు.

నేడే పోలింగ్

[ఇవ పేజీ తరువాయి]

పూర్తవుతుంది.

తమిళనాడులో పోటీ డి.ఎం.కె. కాంగ్రెస్ [ఐ], ఇండియన్ ముస్లింలీగ్ కూటమికీ, అన్నా డి. ఎం.కె., కాంగ్రెస్ [యు] సి.పి.ఐ., సి.పి.ఎం., కాన్సరాజ్ నేషనల్ కాంగ్రెసు, తమిళనాడు కాంగ్రెసు [కామరాజ్] లోక్‌దల్ కూటమికీ మధ్య ఉంటుంది.

మధ్యప్రదేశ్‌లో తొలదశ పోలింగ్‌లో 1.44 కోట్ల మంది వోటర్లు పాల్గొంటారు. 1133 మంది అభ్యర్థులున్నారు. అందు చాగ్లి నియోజక వర్గం నుండి పోటీ చేస్తున్న శ్రీ కైలాస్ జోషి భోజపూర్ నుండి పోటీ చేస్తున్న పోటీ క్రీడాకారుడు శ్రీ అస్లం షేర్‌ఖాన్ సాగర్ నుండి బిడీ పారిశ్రామికుడు శ్రీ విఠల్‌భాయ్ పటేల్ ఉన్నారు.

పోలింగ్ శాంతియుతంగా జరగడానికి విస్తృతమైన ఏర్పాట్లు జరిగాయి. బూత్‌లను హింసాత్మకంగాగాని, శాంతియుతంగాగాని వశం చేసుకోకుండా ఎన్నికల కమిషన్ తగిన సూచనలిచ్చింది,

హింసాత్మకంగా బూత్‌ల స్వాధీనం జరిగే సందర్భాలలో పోలింగ్ రద్దయి, తిరిగి జరుపబడుతుందని ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ ఎన్. ఎస్. సకధర గత శుక్రవారం విలేఖరులకు చెప్పారు.

శాంతియుతంగా బూత్‌ల స్వాధీనాన్ని నివారించడానికిగాను, పోలింగ్ ఉద్యోగులు ఎవరి ఆధ్వర్యంలోను బస చేయకుండా ప్రభుత్వం కల్పించిన బసలోనే ఉండాలని ఆదేశించబడింది. సున్నితమైన ప్రదేశాల్లో బాలెట్ పత్రాలు పోలింగ్‌నాటి ఉదయమే అధికారులకు అందజేయబడతాయి.

బూత్‌ల స్వాధీనానికి ప్రసిద్ధిగన్న మీరట్ జిల్లాలో ఉత్తర [పత్రికా యు.పి.] లోగడ అట్టి చేష్టలు చేసినవారిపై సి. ఆర్. పి. సి. చట్టం 106—116 సెక్షన్లు వర్తింపజేసి రు. 5000ల వ్యక్తిగత పూచీ ఖత్తు తీసుకొనబడిందని సీనియరు ఎస్. పి. శ్రీ అజయ్‌రాజ్ శర్మ తెలియజేశారు. జిల్లాలో 1400 మంది సి. ఆర్. పి. సి. ఎస్. పి. ఎ. సి. జవానులు. 1600 మంది హోంగార్డులు జిల్లా పోలీసులు నియోగించబడ్డారు. జిల్లాలో తొలిసారిగా 85 బూత్‌లు హరిజనులకు ప్రత్యేకించబడ్డాయి.

తొలి దశలో ఉన్న మొత్తం 5970 మంది అభ్యర్థులలో 547 మంది గుజరాత్‌కు 1133 మంది మధ్యప్రదేశ్‌కు, 660 మంది మహారాష్ట్రకు 712 మంది రాజస్థాన్‌కు, 484 మంది తమిళనాడుకు 2434 మంది ఉత్తరప్రదేశ్‌కు చెందినవారు.

బేతపూడిలో అగ్నిప్రమాదం: 29 ఇండ్లు దగ్ధం

దేవరెల్ల, మే 27 : దేవరెల్లకు రెండు కిలోమీటర్లలోగల బేతపూడిలో 25వ ఘోర అగ్నిప్రమాదం సంభవించి 29 ఇండ్లు, ఇందు రెండు పెంకుటిండ్లు, 12 గడ్డి పాకలు 13 గడ్డివాములు 188 బస్తాల ధాన్యం, 10 బస్తాల వరుసవలు దగ్ధమైనాయి. నష్టం సుమారు 1.50 లక్షలుగా అంచనా వేశారు.

దేవరెల్లతాలూకా యస్.ఆర్.పురం శ్రీ పి. వెంకటసుబ్బయ్య హెడ్‌క్వార్టర్స్ ప్రమాద ప్రాంతమును చేరి గ్రామస్థుల సహాయంతో అగ్ని బాధితులకు వసతి రాత్రి భోజనపు ఏర్పాట్లు చేయించారు. బాధితులలో ప్రభుత్వ సహాయం పొందదగిన వారు 26 మంది కలరని, ప్రభుత్వం నివాస గృహాలకు మాత్రం కాటు బమునకు రు. 100 నొప్పున తక్షణం సహాయం అందిస్తామని ఆంధ్ర పత్రిక విలేఖరికి తాహశీల్దారు తెలిపారు. దేవరెల్లతాలూకా కాంగ్రెసు పక్ష నాయకులు శ్రీ వడంబలి సుబ్రహ్మణ్యం మాజీ ఎం.ఎల్.ఎ. శ్రీ యడం చన్నయ్య ప్రమాద ప్రాంతమును సందర్శించి బాధితులను పరామర్శించారు. ప్రభుత్వము వారికి అగ్ని బాధితులకు పునరావాస ఆర్థిక సదుపాయములు కల్పించ విజ్ఞప్తి చేశారు. స్వ వి

అసమ్మతి వర్గంపై క్రమశిక్షణకు నాంది

హైదరాబాద్, మే 27: పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు జరుపుతున్నందుకు క్రమశిక్షణ చర్య ఎందుకు తీసుకోరాదో సంజాయిషీ ఇవ్వవలసిందిగా కాంగ్రెసు [ఐ] శాసన సభ్యుడు శ్రీ బి. బి. ఎల్. ఎన్. చౌదరికి ప్రదేశ్ కాంగ్రెస్ [ఐ] అధ్యక్షుడు శ్రీ ఎం. వి. అంజయ్య ఇచ్చిన నోటీసుకు వారం లోగా సమాధానం ఇవ్వవలసి వుంటుంది. శ్రీ చౌదరి సంజాయిషీ సంతృప్తికరంగా లేనట్లయితే ఆయనను పార్టీ నుండి బహిష్కరిస్తారు.

9 రాష్ట్ర శాసన సభల ఎన్నికల దృష్ట్యా ప్రతిపక్షాలు అదునుగా తీసుకోరానికి అవకాశం ఇవ్వరాదనే దృష్టిలోనే అసంతృప్తి వర్గానికి చెందిన కాంగ్రెసు [ఐ] శాసన సభ్యులపై క్రమశిక్షణ తీసుకోవడం ఆలస్యమైందని పార్టీ ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు. ఇప్పుడు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తున్న సభ్యుల పై రికార్డులతో కూడిన అధారాలు వున్నందున చర్య తీసుకోబోతున్నట్లు ఆయన అన్నారు.

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు జరుపుతున్న అసంతృప్తి వర్గంలోని కొందరు ఎ. ఐ. సి.సి., సి.సి.సి. [ఐ] సభ్యులుగా వున్నందున క్రమశిక్షణచర్య తీసుకోవడం కొంత ఆలస్యమైందని, ఇక తాత్సారం జరగదని పార్టీ ప్రతినిధి అన్నారు. 25 నుండి 30 మంది శాసన సభ్యులపై కాంగ్రెసు [ఐ] శాసన సభాపార్టీ, సి.సి.సి. [ఐ] తీసుకునే చర్యలు శాంతన పూర్వకంగా ఎ. ఐ. సి.సి. ధ్రువ పరుస్తుందని ఆ ప్రతినిధి చెప్పారు.

పెద్దాపురం ప్రజాతంత్ర యువజన సంఘం ద్వితీయ మహాసభ

పెద్దాపురం, మే 27 : టఫ్లన్ ప్రజాతంత్ర యువజన సంఘం ద్వితీయమహాసభ శ్రీ దారపురెడ్డి కృష్ణ అధ్యక్షతన శ్రీ కాపాక్షి పబ్లిక్ హాలులో జరిగింది.

శ్రీ జి. ఆర్. మూర్తి సభను ప్రారంభిస్తూ ఈనాడు యువకులకర వ్యాప్తి విపరించారు.

విశాఖజిల్లా విద్యార్థి నాయకులు శ్రీ డి. సుబ్బారావు నేటి రాజకీయ పరిస్థితులను తెలియజేశారు.

శ్రీ బూరాడ అప్పారావు, శ్రీ అందే సత్యన్న, శ్రీ సుందర బసవయ్యల మరణాలకు సంతాపాన్ని తెలిపారు.

కార్యదర్శి శ్రీ పై. సూర్యారావు నివేదిక సమర్పించారు. శ్రీ బి. చంద్రరావు స్వాగతం పలికారు.

తరువాత నూతన సంవత్సరానికి, అధ్యక్షులుగా శ్రీ నెక్కల సత్యనారాయణ, కార్యదర్శిగా శ్రీ దారపురెడ్డి కృష్ణ, కోశాధికారిగా శ్రీ పైలూడి సూరిబాబు, మరి 8 మందికార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. శ్రీ బొర్రా చంద్రరావు వందన సమర్పణ చేశారు. [స్వ.వి.]

రాజవుడి మల్లశాలలో నీటి ఎద్దడి

పెద్దాపురం, మే 27: రాజవుడి మల్లిశాల, గోపాలపురం గ్రామాలలో చెరువులు పూర్తిగా ఎండి పోయాయి. మంచి నీళ్లు లేక పూరికి 2 కిలో మీటర్ల దూరంలో గల పొలాల్లోకి పోయి తెచ్చుకోవలసి వస్తుందని, పశువులకు మరీ ఇబ్బందిగా వుందని ఆ గ్రామాల ప్రజలు చెప్పారు.

రంగంపేట సమితికి చెందిన ఈ 3 గ్రామాలు క్షామ పీడిత ప్రాంతాలుగా ప్రకటింపబడలేదని కూడా రాజవుడి సర్పంచ్ శ్రీ కె. ఎస్. రావు తెలియజేశారు. [స్వ.వి]

రాజస్థాన్‌లో నేడు 105 నియోజకవర్గాలలో పోలింగ్

జైపూర్, మే 27 : రాజస్థాన్‌లో రేపు మొదటి విడత పోలింగ్ 105 నియోజక వర్గాలలో జరుగుతుంది. 94.20 లక్షలమంది వోటర్లు రేపు తమ వోటు హక్కును వినియోగించుకోవున్నారు.

712 మంది అభ్యర్థులు ఈ 105 నియోజక వర్గాలలో పోటీ చేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీ భైరాన్‌సింగ్ షెకావత్ [బి. జె. పి.] మాజీ ముఖ్యమంత్రి శ్రీ హరిదేవ్ జోషి వీరిలో ఉన్నారు. ఇది వరకటి జనతా ప్రభుత్వంలోని రెండుగురు మంత్రుల భవిష్యత్తు కూడా రేపటి పోలింగ్‌తో తేలిపోతుంది

మాజీ జనతా మంత్రులలో శ్రీ హరిసింగ్ ఇందిరా కాంగ్రెస్ టిక్కెట్‌పై పులేరా నుంచి, మరో మాజీమంత్రి శ్రీ సంపత్ రామ్ కాంగ్రెస్ [యు] టిక్కెట్‌పై శేఖర్‌తావ్ నుంచి పోటీ చేస్తున్నారు.

మాజీ జనతా మంత్రి శ్రీ సందలాల్ మీనా భారతీయ జనతా పార్టీ టిక్కెట్‌పై ప్రతాప్‌పుర్ నుంచి పోటీ చేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రులు శ్రీ షెకావత్, శ్రీ జోషి వరుసగా ఛాబ్రా బస్వార్‌లనుంచి పోటీ చేస్తున్నారు.

శ్రీ షెకావత్ పిర్కోణపు పోటీని శ్రీ జోషి సన్ముఖ పోటీని ఎదుర్కొంటున్నారు.

—:o:—

మేఘాలయలో 3వ రోజులు సహాయనిరాకరణ: ఎమ్. ఎస్. యు. నిర్ణయం

విదేశీయుల సమస్యపై మే 29 నుంచి మరొకడు రోజుల పాటు సహాయ నిరాకరణ ఉద్యమం నిర్వహించాలని, మేఘాలయ విద్యార్థి సంఘం —ఎం. ఎస్. యు.— నిర్ణయించిందని, ఎం ఎస్. యు. ప్రతినిధి ఒకరు నేడిక్కడ పి. టి. ఐ. వారికి తెలియజేశారు.

తక్షణం సహాయం అందిస్తామని ఆంధ్ర పత్రిక విలేఖరికి తాహశీల్దారు తెలిపారు. దేవరెల్లతాలూకా కాంగ్రెసు పక్ష నాయకులు శ్రీ వడంబలి సుబ్రహ్మణ్యం మాజీ ఎం.ఎల్.ఎ. శ్రీ యడం చన్నయ్య ప్రమాద ప్రాంతమును సందర్శించి బాధితులను పరామర్శించారు. ప్రభుత్వము వారికి అగ్ని బాధితులకు పునరావాస ఆర్థిక సదుపాయములు కల్పించ విజ్ఞప్తి చేశారు. స్వ వి

అస్సాంలో భారతీయుల గెంటివేతకు ఆర్. ఎస్. ఎస్. వ్యతిరేకత

హైదరాబాద్, మే 27 : అస్సాం ఆందోళనలో రాష్ట్రీయ స్వయం సేవక సంఘం హింసాత్మకంగా పరిణమించకుండాను, అది భారతీయ సౌరుకు వ్యతిరేకంగా ఏర్పాటుకుండ ఉండేందుకు బంగ్లాదేశ్ నుంచి వచ్చిన హిందువులు కాందిశీకులుగా పరిగణింపబడేందుకు కృషి చేస్తున్నదని సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేంద్రసింగ్ నిన్న ఇట విలేకరుల సమావేశంలో స్పష్టం చేశారు.

ఆర్. ఎస్. ఎస్ వార్షిక శిక్షణ శిబిరంలో ప్రసంగించడానికి శ్రీ రాజేంద్రసింగ్ ఇటికి వచ్చారు. అస్సాం ఆందోళనకారుల కోరికను నిజాయితీతో కూడినట్లేనని ఆయన అన్నారు.

ఎవరెన్ని సూచనలు చేసినా ఆర్. ఎస్. ఎస్. సంఘ ప్రచారక్ శ్రీ ఎస్. సాసయ్య, ప్రాంత కార్యదర్శి శ్రీ ఉమాపతి సుబ్రహ్మణ్య శాస్త్రి, గదిర ఎన్నికదారి శ్రీ నాగరాజు ప్రభృతులుమాదా పాల్గొన్నారు.

ఆంధ్రపత్రిక ప్రతినిధి ఇంకా ఇలా తెలియచేశారు.

అస్సాం ఆందోళనకారుల కోర్కెలు సమంజసమైనవనేని పరదేశీయులను పంపే చేయడం తక్షణ సాధ్యంకాని పక్షంలో వారి పేర్లను వోటర్ల జాబితానుండి తొలగించాలని రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సర్ కార్యవాహ శ్రీ రాజేంద్రసింగ్ నేడిక్కడ విలేకరి వారితో మాటాడుతూ అన్నారు.

ఆందోళనలో పేర్కొనబడిన చొరబాటుదారులు, ముస్లిం సంస్థలు క్రైస్తవ మిషనరీల మద్దతు ఇస్తున్నారని ఆయన ఆరోపించారు.

లోపాలోని పరదేశీయులంటే బంగ్లాదేశ్ నుంచి వచ్చిన వారే కాని ఇతర రాష్ట్రాలనుండి వచ్చిన భారతీయులు కారని, ఈ దేశస్థులను గెంటివేయాలనే కోరికే ఉంటే వారికి సానుభూతి చూపరని, అది సమంజసం కాదని అన్నారు.

1951లో 30 లక్షల మంది పరదేశీయులున్నారని ప్రభుత్వం లెక్కలేస్తోందని, అందు పట్టిన పడుతున్నారని, అయితే ప్రభుత్వం దెబ్బతిన్న 1971 కాల మదియిన విధంగా రాజకీయ కారణం ఉన్నదని ఆయన అన్నారు.

1971 తర్వాత వచ్చిన పరదేశీయుల సంఖ్య 12 నుంచి 14 లక్షల వరకు వుంటుందని, 1961 తర్వాత వచ్చినవారి సంఖ్య దాదాపు 20 లక్షలు ఉంటుందని ఆయన అన్నారు.

గౌహతి కాంగ్రెస్ నుంచి నాల్గు ప్రధాన జిల్లాలో ఎన్నికలకే ముస్లింలు మెజారిటీలో ఉన్నారని, అక్కడ 5,6 జిల్లాలో సుమారు 40 శాతం ఉన్నారని దీనిని అత్యంత ప్రమాదకరమైనదిగా స్థానికులు గుర్తించి ఆందోళన ప్రారంభించారని శ్రీ సింగ్ అన్నారు.

1977ఎన్నికల తర్వాత ఎరు వెలలోపు 40 వేల మంది ముస్లిం వోటర్లు నమోదయినారని ఆయన అన్నారు, ఇందుకు బాధ్యత కాంగ్రెస్ వారిదేనని ముస్లిం వోటర్లపై విశ్వాసం ఉండడం వల్ల ఇందిరా కాంగ్రెస్ అర్పు కాంగ్రెసు ఆందోళనలను మొదట సమర్థించలేదన్నారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ రాజేంద్రసింగ్ ఆందోళనలో ఆర్. ఎస్. ఎస్ భాగస్వామి కాదని. అయితే ఆందోళన జరుపుతున్న విద్యార్థులు, వ్యాపారులు మొదలైన వారిలో ఆర్. ఎస్. ఎస్. వారు ఉండవచ్చునని ఆయన చెప్పారు.

ఇతర రాష్ట్రాల వారు అస్సాంలో 15నుంచి 20 లక్షల వరకు ఉండాలని, వీరిని గెంటివేయరాదని ఆర్. ఎస్. ఎస్. వాదమని ఆయన చెప్పారు.

ఏజెంట్లు కావలెను

ఈక్రింది వూళ్లలో ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్రవారపత్రిక మరియు జాతీయ వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు మ్యాన్ వెండర్లు కావలెను.

ఊరు		జిల్లా
పామర్రు	....	కృష్ణా
కొడాలి	....	,,
శ్రీకాకుళం	....	,,
కొరుకొల్లు	....	,,
రేపల్లె	....	గుంటూరు
భట్టిప్రోలు	....	,,

మేనేజరు, "ఆంధ్రపత్రిక"

A.P. DAIRY DEVELOPMENT CORPORATION LTD.
(A State Government Undertaking)

టెండరు నోటిఫికేషన్

ప్రజోపయోగమునకు పనికిరాని సార్—స్కిమ్ మిల్క్—కర్డ్‌లెడ్ మిల్క్—సోర్ స్కిమ్. కర్డిల్డ్ మిల్క్‌ను మిల్క్ ప్రొడక్ట్స్ ఫ్యాక్టరీ, హైదరాబాదులోని తేది: 1.7.80 నుండి ఒకవిధాదికాలంలోగాను కొనుగలు చేయుటకై సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

పూర్తి వివరాలతోగల టెండరు షెడ్యూలులను జనరల్ మేనేజరు, మిల్క్ ప్రొడక్ట్స్ ఫ్యాక్టరీ, హైదరాబాద్‌వారి కార్యాలయం నుండి తేది: 10.6.1980 నుండి 19.6.1980 నాడు మధ్యాహ్నము 2.00 గంటలవరకూ జనరల్ మేనేజరువారి కార్యాలయంలోని 'ఎడ్మినిస్ట్రేషన్' రు. 25.85లను చెల్లించి పొందవచ్చును. దరఖాస్తు ధరావత్తు రు. 3,000 (మూడు వేలరూపాయలు మాత్రం)లను మానేజింగ్ డైరెక్టర్, ఏ. పి. డయరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, హైదరాబాద్‌వారిపేర్ని పొందిన డిమాండు డ్రాఫ్టు రూపంలో చెల్లించి జతపర్చిన టెండర్లు తేది: 19.6.80 నాడుఅందుకొనబడి అదేరోజు మధ్యాహ్నము 3.00 గంటలకు టెండరు దారులు లేదా వారిఅధికారం పొందిన వ్యక్తుల సమక్షంలో తెరువబడును

ఏకారణం తెలుపకనే ఏ టెండరునైనాసరే, లేదా అన్ని టెండర్లనూ తిరస్కరించుటకు జనరల్‌మేనేజర్, మిల్క్ ప్రొడక్ట్స్ ఫ్యాక్టరీ, హైదరాబాద్‌వారుఅధికారంను రిజర్వు చేసుకొని వున్నారు.

(సం) జనరల్ మేనేజరు.

DIPR No. 433/C4/Advt/80

దక్షిణ మధ్య రైల్వే

ఈ దిగువ తెలియపర్చిన పనికి పర్సంటేజి పద్ధతిపై సీలువేసిన టెండర్లను తేది10—6—80 సా. 3.00 గంటలవరకు ఈ క్రింది సంతకపుదారునికి కోరబడుచున్నవి

పని వివరము	సుమారు నిలువ	ధరావతు డిపాజిటు
	రూ.	రూ
బిబినగర్ నుంచి నల్గొండ వరకు నిర్మించే కొత్త రైల్వే లైనుకుగాను బిబినగర్‌లోనిడిపో స్టోరు కీపర్స్ ఆఫీసునుంచి గజమునకు 90 పౌన్లు మీటరుకు 52కి.జి.ల బరువుగలిగి, 13మీ.పొడవుగల రెయిల్స్‌ను లుట్కుల్లలోనికి లోడుచేసుకొని చిన్నూరు మరియు నల్గొండ మధ్య వివిధ ప్రదేశములకు వేరవేసి, అన్‌లోడ్ చేయుట	4,96000	10,000

రద్దా చేయవలసిన సుమారు రెయిల్స్ పరిమాణం : 3500 మె. 2200 మెట్రిక్ టన్నులు.

ఈ క్రింది సంతకపుదారుని ఆఫీసునుంచి తీసికొన్న నిర్ణీత ఫారములలో టెండర్లు దాఖలు చేయవలెను. సదరు ఫారములు స్వయంగా తీసుకొనుటకు రు. 10 [పది రూపాయలు మాత్రము ఒక్కొక్క టెండరు సెట్టుకు] చెల్లించి 9.6.80 వరకును లేదా రు. 15 [పదిహేను రూపాయల మాత్రం] ప్రతియొక్క సెట్టుకు చెల్లించి 3.6.80 వరకు పోస్టు ద్వారా టెండరు ఫారాలు పొందవలెను. టెండరు ఫారములు అరీదును సీనియర్ క్యాషియర్, రైల్వే ఎలక్ట్రిఫికేషన్, విజయవాడవారికి లేదా సీనియర్ క్యాషియర్, సికింద్రాబాద్‌వారికి లేదా దక్షిణమధ్యరైల్వేలోని ఏ స్టేషనుమాస్టరుకైనవి చెల్లించి, మనీ రసీదును, అభ్యర్థనతో జతపర్చి టెండరు ఫారములకు సరవరాకోసం దాఖలుపర్చవలెను. టెండరు ఫారములు యితరులకు మార్చుకొనరాదు. నిర్ణీత ధరావతు జతపర్చని టెండర్లు నిరాకరించబడును.

టెండరు ఫారములకోసం చెల్లించిన డబ్బు తిరిగి యివ్వబడదు.

టెండరు 10.6.80న సా. 3.30 గంటలకు ఈ క్రింది సంతకపుదారుని ఆఫీసులో తెరువబడును.

టెండర్లు తెరచు సమయమునకు హాజరు కాదలచిన టెండరర్లు హాజరు కావచ్చును.

డివిజనల్ ఇంజినీర్ (కన్‌

వర్తకుల సమస్యలపట్ల ప్రభుత్వం సానుభూతి

—మంత్రి గంగారెడ్డి హామీ

భీమవరం, మే 26 : వర్తకుల సమస్యల పట్ల ప్రభుత్వం ఎల్లప్పుడూ సానుభూతి చూపుతున్నదని పౌర సరఫరాలు, మార్కెటింగ్ శాఖామంత్రి శ్రీ పి. గంగారెడ్డి పేర్కొన్నారు.

ధాన్యం, బియ్యం వర్తకుల సంఘం వారు గత శనివారంనాడిక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి ప్రసంగిస్తూ, పేద ప్రజల మేలు కోసం నిత్యావసర వస్తువుల ధరలను నిలకడగా ఉంచేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి వర్తకులు పూర్తి సహకారమివ్వాలన్నారు.

దళిత జనోద్ధరణకు సేవా భావంతో వర్తకులు ముందుకు రావాలన్నారు.

లైసెన్సు విధానం పరిశీలనకు నియమింపబడిన కమిటీ తన నివేదికను సమర్పించిందని, కమిటీ సిఫార్సులను ఆమోదించడం జరిగిందనీ సిఫార్సులు త్వరలో అమలు చేయబడతాయని శ్రీ గంగారెడ్డి చెప్పారు.

చిన్న రైతుల వద్ద గల సరుకును మార్కెట్ యార్డుకు తీసుకువచ్చే రవాణా సదుపాయాలు మార్కెట్ యార్డు కల్పించనున్నదని, సరుకు ఎత్తినందుకు 75 శాతం సరుకు విలువ చెల్లించబడుతుందని మార్కెటింగ్ డైరెక్టర్ శ్రీ ఎం. కె. మురళీధరరావు తెలియజేశారు.

ఈ ఏడాది 500 మార్కెట్ యార్డులు నిర్మించాలని సంకల్పించబడిందనీ, ఇప్పటికే 150 నిర్మాణం అయ్యాయనీ, మిగిలిన 350 మార్కెట్ యార్డులు డిసెంబరు నాటికి నిర్మింపబడతాయని ఆయన వివరించారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, శాసనసభ్యుడు శ్రీ కె. వి. విజయనరసింహరాజు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ చెరుకుపాడ వెంకట సుబ్బారావుతొలుత స్వాగతం పలికారు.

శ్రీ సుంకర ముసలయ్య వందన సమర్పణ చేశారు.

అంతకు ముందు భీమవరం, శృంగవృక్షంలలో గోడౌను భవనాలకు మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఒక్కొక్క భవనానికి రు. 1.50 లక్షల వ్యయం అయింది.

శాసనసభ్యులు శ్రీ కె. వి. విజయనరసింహరాజు, శ్రీ గొట్టుముక్కల రామచంద్రరాజు, శ్రీ తాడెపల్లి ముసలయ్య, శ్రీ ఎన్. సూర్యప్రకాశరావు, సబ్ కలెక్టర్ శ్రీ లాల్‌రోసెమ్, మార్కెట్‌టింగ్ జాయింట్ డైరెక్టర్ శ్రీ జి. సదాశివరెడ్డి, మార్కెటింగ్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ టి. వరప్రసాద్‌రావు, మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఏలూరు], శ్రీ ఎన్. రాజుద్దీన్, భీమవరం వ్యవసాయ మార్కెటింగ్ స్పెషల్ గ్రేడ్ కార్యదర్శి శ్రీ ఎన్. వైసుబ్బారావు, తహసీల్దార్ శ్రీ సత్యగాత్మ, జి. పి. టి. శ్రీ కె. రామారావు, ఎ. జి. పి. ఓ. శ్రీ డి. జి సుబ్బరాజు మంత్రి వెంట ఉన్నారు. [స్వ.వి.]

విశాఖ భీమి మధ్య అంతర్జాతీయ పర్యటన కేంద్రం

న్యూఢిల్లీ, మే 27 : విశాఖపట్టణం, భీమునిపట్టణం మధ్యగల 22 కిలో మీటర్ల సముద్ర ప్రాంతాన్ని అంతర్జాతీయ పర్యటనా స్థలంగా అభివృద్ధి చేయడం జరుగుతుందనీ, దీనికి 50 లక్షల రూపాయల వ్యయమవుతుందని ఆంధ్ర ప్రదేశ్ మాజీ పర్యటన మంత్రి శ్రీపతి రోడామిస్త్రీ తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పర్యటన అభివృద్ధికై 1979—80 సంవత్సరానికి కోటి రూపాయలు కేటాయించిందని అయన తెలిపారు.

సముద్ర తీర ప్రాంతాన్ని యాత్రా స్థలంగా రూపొందించడంలో రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి అత్యంత ఆసక్తి కనబరుస్తున్నారని దీనిలో ప్రాచీన డచ్ ప్రాసాదాన్ని జీర్ణోద్ధరణ చేయడం కూడా ఒకటని అయన తెలిపారు.

నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం వరకు జలవిహారానికి ఒక మోటారు బోటును రష్యా నుండి కొనుగోలు చేస్తారు. [హి. వ.]

ఆదివారం నాడు పుబలీపట్టణం రేవులో రేవు గడ్డంగుల భవన ముదాయ నిర్మాణానికి రేవుల శాఖ మంత్రి శ్రీ వాడెండ్లభాస్కరరావు శంకుస్థాపన చేసిన దృశ్యం

నెహ్రూ స్మారక పెలోషిప్‌లు 3గురు ప్రముఖులకు లభ్యం

న్యూఢిల్లీ, మే 27 : కీర్తిశేషులు జవహర్‌లాల్ నెహ్రూ పేరిట లభించే ఫెలోషిప్‌లు ఈ సంవత్సరం అఖిల భారత వైద్య శాస్త్ర సంస్థకు చెందిన డాక్టర్ టి. సి. ఆనంద్‌కుమార్ కు, భారత ఆర్థికాభివృద్ధి విషయంలో పండితుడయిన డాక్టర్ బపుడ్డాయన్ చటోపాధ్యాయకు, లండన్‌లో కేంద్ర సమాచార సర్వీసులో పని చేసిన శ్రీ కె. ఎస్. శ్రీనివాసన్‌కు యివ్వబడ్డాయి.

ఈ ఫెలోషిప్ రెండు సంవత్సరాలు అమలులో వుంటుంది. దీనికింద నెలకు మూడువేల రూపాయల ఉపకార వేతనం, సాధారణ వేల రూపాయల అవాంతర గ్రాంటు లభిస్తాయని జవహర్‌లాల్ నెహ్రూ స్మారకనిధి ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

డాక్టర్ ఆనంద్‌కుమార్ వయసు నలభయి నాలుగు సంవత్సరాలు. 1977 లో ఆయనకు జీవ శాస్త్రంలో ఎస్. ఎస్. భట్నాగర్ అవార్డు లభించింది. పుడుమేహ వ్యాధిని అదుపు చేయడానికి లిప్పుటివల్ రోజా ఇన్సులిన్ ఇంజక్షన్లు చేయనవసరం లేకుండా ముక్కులో ఇన్సులిన్ మందు చల్లడంద్వారా వ్యాధిని అదుపు చేయవచ్చునని ఆయన బుజువు చేశారు.

డాక్టర్ చటోపాధ్యాయ వయసు యాభయి ఒక్క సంవత్సరాలు. భారత దేశంలోను విదేశాలలోను వ్యవసాయాభివృద్ధి తులనాత్మక పరిశీలనను ఆయన సాగిస్తున్నారు. ఐక్యరాజ్య సమితికి సంబంధించిన పెక్కు సంస్థలకు ఆయన సలహాదారుగా వున్నారు.

శ్రీ శ్రీనివాసన్ వయసు అరవయినవంవత్సరాలు. ఆయన భాషా శాస్త్రాన్ని, సాహిత్యాన్ని అధ్యయనం చేస్తున్నారు. తామా యణంలోని సాహిత్యాంశాలను గురించి ఆయన విమర్శనాత్మక పరిశీలన ఆయన విస్తారంగా చదువుకున్న పండితుడని బుజువు చేస్తుంది.

జవహర్‌లాల్ నెహ్రూ ఫెలోషిప్‌లు 1967 లో ప్రారంభింపబడ్డాయి.

—ంః—

అగ్ని బాధితులకు బ్యాంకుల సహాయానికై కృషి

ఆంధ్రపత్రిక ప్రతినిధి

గుంటూరు, మే 27 : శ్రీనివాసరావు పేటలో వంగళవారంనాడు జరిగిన అగ్ని ప్రమాదంలో సమస్తం కోల్పోయిన 70 కాపురాలవారిని రాష్ట్ర శాసనసభ్యుడు శ్రీ లింగంపెట్టి ఈశ్వరరావు పరామర్శించివచ్చారు. బ్యాంకుల ద్వారా బాధితులకు బ్రుణ సహాయం సమకూర్చడానికి తాను చెయ్యగల కృషితోపాటు ప్రభుత్వం నుంచి సహాయం తెప్పించడానికి, పక్కా ఇళ్ళను నిర్మించి ఇవ్వడానికి తోడ్పడ వలసిందని జిల్లా కలెక్టరుకు శ్రీ ఈశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి ఆస్తులపై సమున్నత దర్యాప్తుకు భారతీయ జనతా విజ్ఞప్తి

నెల్లూరు, మే 27 : ఇసకపల్లి గ్రామంలో మే 23వ తేదిన జెన్నవారిపై జరిగిన పోలీసు కాల్పుల పట్ల తాము, తమ పార్టీ కార్యవర్గము చకితమైనారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు ఎం. ఎల్. సి. శ్రీ డి. ఎస్. పి. రెడ్డి అన్నారు.

బలహీన వర్గాల పట్ల తుపాకీ గుండ్లతో వ్యవహారం జరపడం పోలీసు దురుసతనాన్ని సూచిస్తుందని, కాల్పులు జరిపే ముందు ముందు జాగ్రత్తలేవీ తీసుకోనబడలేదని, కేవలం ఉత్కోషంతో కాల్పులు జరిపి ప్రాణహాని కల్గించారని ఆయన అన్నారు.

తాము విచారించినదాని ప్రకారము, ఆస్పత్రిలో ఉన్న ఐదుగురి వెన్నుమీద తుపాకీ గాయాలున్నాయని, అంటే తిరిగి వెళ్లిపోతున్న వారిపై పోలీసులు కాల్పులు జరిపారని దీనిని బట్టి కనిపిస్తుంది.

ఈ విషయంలో సమగ్రమైన న్యాయ దర్యాప్తు జరగాలని, ఇందులో మార్క్సిస్టు, ఆర్. ఎస్ ఎస్ ప్రమేయం ఉన్నదేమోకూడా విచారణ జరపాలని భారతీయ జనతా పార్టీ కోరుతున్నదని ఆయన అన్నారు.

ఇందిరాగాంధి మొదలు క్రింది వారి వరకు ప్రతి వారు తమ దురుసు తనాలను కప్పిపుచ్చుకొనడానికి ప్రతిదానికీ రాజకీయ రంగు పులుమడం మామూలైపోయిందని ఆయన యెత్తిచిక చేశారు.

కాల్పులో నష్టపోయినవారి కుటుంబాలకు ప్రభుత్వం సహాయ నిధి చెల్లించాలని ఆయన కోరారు.

జూలై మాసాంతంలోగా చాలా జిల్లాల్లో పార్టీ జిల్లా సభలు జరుగుతాయని, ఆ తర్వాత డిసెంబరులోగా సమితి స్థాయి సభలు జరుగుతాయని శ్రీ డి. ఎస్. పి. రెడ్డి అన్నారు.

దేశంలో పరిపాలన నెలకొల్పుటలో అధికారంలోకి వచ్చిన శ్రీమతి గాంధి ఘోరంగా విఫలమైంది. అధికారంలోకి వచ్చి నాలుగు నెలలకు పైగా అయింది. ధరలు ఇంకా పెరుగుతూనే ఉన్నాయి. అవసర వస్తువుల కొరత కూడా పెరుగుతోంది. శాంతి భద్రతల స్థితి నేల మట్టంలో ఉంది. అన్ని విధాల ఇలా విఫలమైన గాంధి ప్రజాస్వామ్యానికి సమాధి గట్టే ప్రస్తావనలు చేయుదని ఆయన విమర్శించారు.

ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రజల సమస్యలను పరిష్కరించకపోతే ప్రజలు దానిని పూడ్చివేస్తారంటూ ప్రధాన మంత్రి చేసిన తాజా ప్రకటన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ప్రజలకు ఏవిధ స్థితి పట్టనున్నదీ సూచిస్తుందని అయన అన్నారు. తిరిగి రాజ్యాంగేతర శక్తులు తిరిగి మొలకెత్తడం ఏమర్జన్సీ భయాలు తప్పవనే కాదని ఆయన అన్నారు.

అన్న వస్త్రాలతో పాటు స్వేచ్ఛా పరిరక్షణ సాధ్యమని భారతీయ జనతాపార్టీ విశ్వసిస్తుందని, తిరిగి ఎమర్జన్సీని విధించే ప్రయత్నం పై తీవ్ర పోరాటం జరుగుతుందని, అట్టి పోరాటంలో భారతీయ జనతాపార్టీ అగ్రగామిగా నిలుస్తుందని ఆయన హెచ్చరిక చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలన అనేది లేని ఘోర పరిస్థితి ఉందని, శ్రీ చెన్నారెడ్డి వాయకత్వంలోని కాంగ్రెసు [ఐ] ప్రభుత్వం శాంతి భద్రతల పరిరక్షణలో అలసత్వంగా ఉందని, శాంతిభద్రతల సమస్యలు, హత్యలు, మానభంగాలు జూదాలుకు, అవినీతికి నిలయమై పోయిందని, రాష్ట్రములో నేరాల స్థాయి ఎప్పుడూ లేనంతగా పెరిగి పోయిందని, ఇది గా మామూలు హత్యలు, రాజకీయ హత్యలు కూడా పెచ్చుపెరిగి పోయినాయని, హింసాత్మక రాజకీయాలు సమాజంలో నొప్పుకు పోవడం విచారకరమని, దీనంతటి బాధ్యతను అధికార పక్షం తప్పించుకొన జాలదని శ్రీ డి. ఎస్. పి. రెడ్డి అన్నారు.

అరాచక త్వానికి సంబంధించిన వ్యవహారాల్లో పోలీసులు మధ్యన ప్రేక్షకుల్లా ఉండిపోవడమో లేదా పెచ్చరిల్ల జేయడమో జరుగుతున్నదని అయన అన్నారు. భారతీయ జనతా పార్టీకి ప్రజాస్వామంలోను, సమస్య పరిష్కారంలో గాంధేయ మూల్యాల ప్రయోగంలోను విశ్వాసం ఉన్నదనీ హింసామయ రాజకీయాలను అది గాలిస్తుంది అని అధికారంలోని ముఠా అంతరిక తగాదాలతో సతమతమయి పోతోంది. సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ముఖ్యమంత్రి అనుకూలురు, వ్యతిరేకుల పరస్పర విమర్శనా ప్రకటనలతో బాహాటంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని శ్రీ డి.ఎస్. పి. రెడ్డి విమర్శించారు. బాహాటమైన ఈ గందరగోళం వల్ల రాష్ట్రంలో ప్రభుత్వ యంత్రాంగం స్తంభించి పోయిందని అయన అన్నారు. [స్వ.వి]

తిరుమల-తిరుపతి దేవస్థానము తిరుపతి

టెండరు నోటీసు

Roc. No. Adv. 13/EE-II/80. Dt 19—5—1980

1. ఈ దిగ వున తెలియపర్చిన పనులకు లంసం కాంట్రాక్టు పద్ధతిపై సీలువేసిన టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, టి.టి.దేవస్థానములు, తిరుపతివారికి రిజిష్టర్డు కంట్రాక్టర్ల వద్దనుండి కోరబడుతున్నవి. టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, టి.టి.దేవస్థానములు తిరుపతివారికి సీలువేసిన కవర్లలో 10.7.1980సా. 3.00 గంటలకు, ఆలోపున చేరునట్లు పంపవలెను. పదరు టెండర్లు అదేరోజు సా. 3—15 గంటలకు తెరువబడును.

2. టెండరుడాక్యుమెంట్లు సరఫరాకోసం దరఖాస్తులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్—II, టి.టి. దేవస్థానములు. తిరుపతివారికి పైరుపు కొనవలెను. పదరు దరఖాస్తులతో టెండరుడాక్యుమెంట్లు ఖరీదుకు డిమాండు డ్రాఫ్టును వసూలయిన ఈక్రింది పేర్కొన్న తరగతి రిజిస్ట్రేషన్ పూర్వానుభవము తాలూకా బలపత్రములను జతపర్చి, 15—6—1980న ఆలోగా అందునట్లు పంపాలి. గడువులేదికి తర్వాత అందిన దరఖాస్తులను అనవసరమైన వివరాలు లేనివి దరఖాస్తులను నిరాకరించెదరు.

3. టెండరు డాక్యుమెంట్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్—II, టి.టి. దేవస్థానములు, తిరుపతి తివారి ఆఫీసులందు 25—6—80నుండి 5—7—80 వరకు రెండు రోజులు పేర్చి, ఆఫీసువనివేళలలో తీసుకొనవచ్చును. టెండరు డాక్యుమెంట్ ఖరీదును డిమాండు డ్రాఫ్టు లేదా చెక్కు రూపంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పేర్న అకౌంట్ కోడ్‌నెం. 689, టి.టి.డి. ఖాతాకా స్టేట్‌బ్యాంక్‌ఆఫ్ ఇండియా, తిరుపతిలో చెల్లించవలెను.

4. టెండరుడాక్యుమెంట్లను వారియొక్కకరికిన గార్బుకొనరాదు. టెండరు షెడ్యూల్ ఖరీదు ఎట్టివరిస్థితులలోనూ తిరిగి యివ్వబడదు పోస్టులో టెండరుడాక్యుమెంట్లు పంపబడవు. టెండరు డాక్యుమెంట్లు తీసుకొనుటకు టెండరర్లు తమ స్వంత ఏర్పాటు చేసుకొనవలెను.

5. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, టి.టి.డి.వారివద్ద రు. 50000 లు శాశ్వత డిపాజిటుచేసియుండి నిర్ణీత ఫారంలో బాండు వ్రాసుకొని యున్న టెండరర్లు పై తెలిపిన ధరావతులతగ్గింపులేకుండ ప్రకారం 2/3వ వంతు మాత్రమే చెల్లించవచ్చును.

6. ఎట్టి అవాంతర పరిస్థితులకారణంగా, టెండర్లు స్వీకరించు రోజున ఆఫీసు మూసివేయబడినచో, టెండరును ఆ మరుసటి పనిదినాన సా. 3.00గంటలవరకు స్వీకరించెదరు.

7. ఏకారణమును చూపకుండ ఏ టెండరునైనను లేదా అని టెండర్లను నిరాకరించేందుకుగాని లేదా ఏ సమయంలోనైనను టెండర్లు తీసుకొని ప్రతిపాదనను విరమించుకొనుటకుగాని ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారు హక్కు కలిగియుందురు.

8. ఇంటర్నల్‌వాటర్ పన్లంతు, శానిటరీ ఇన్‌స్టలేషన్స్ మరియూ ఇంటర్నల్ ఎలెక్ట్రికల్ ఇన్‌స్టలేషన్స్ పనులతోసహా భవన నిర్మాణమును "టర్న్‌కీ బేసిస్"పద్ధతిపై పూర్తిచేసి భవనమును కంట్రాక్టరు అప్పజెప్పవలెను. సర్వు[బి], పార్టు[సి]బిల్లులను అర్హతగల పై పెన్సుపొందిన గుర్తింపుగల ఏజన్సీలద్వారా నీటిసరఫరా, శానిటరీ ఇన్‌స్టలేషన్స్ ఎలెక్ట్రికల్ ఇన్‌స్టలేషన్స్ పనులను టెండరర్లు పూర్తి చేయవలెను. ఈ పై పనులను నిర్ణీత స్పెసిఫికేషన్లప్రకారము సకాలంలో అట్టి ఏజన్సీలద్వారా పూర్తి చేసుంచే బాధ్యత ప్రధాన కంట్రాక్టరుదయి వుంటుంది. సివిల్ పనులను వారియూ ఇంటర్నల్‌వాటర్ సప్లయి, శానిటరీ, ఎలెక్ట్రికల్ ఇన్‌స్టలేషన్‌పనులను సమయంలో పూర్తిచేసే బాధ్యత కంట్రాక్టరుకు చెందుతుంది.

9. టెండర్లు అని తెరవబడేదినం నుంచి 4నెలలకాలపరిమితికు చెల్లుబాటులో [వాలిడిటీ] కలియుంటుంది.

10. ఎల్. ఎస్. షారంలో అగ్రిమెంటు పూర్తిచేయవలెను.

క్ర.నెం.	టెండరు పేరు	ధరావతు 2½% వంతునవెలాన లేదా డిమాండు డ్రాఫ్టుద్వారా	కంట్రాక్టు కాలపరిమితి పనిపూర్తి చేయబడినవ కాలం	టెండరు షెడ్యూలు వెల	పనికిటెండరు పెట్టుటకు అర్హతగల కంట్రాక్టరు తరగతి
1/	2	3	4	5	6
1.	T. R. No. 54/EE. II/80-81 తిరుపతి సమీపం వినాయకరెడ్డిపల్లివద్ద 'ఏ' టైపు నివాసపు క్వార్టర్లు 1నుంచి 16 నిర్మించుట.	రూ. 22760	12నెలలు	రూ. 100	1వతరగతి
2.	T. R No. 55/EE. II/80-81 తిరుపతి సమీపంలో వినాయకరెడ్డిపల్లి వద్ద 'బి' టైపు నివాసపు క్వార్టర్లు 1నుంచి 20వరకు నిర్మాణము.	22350	12నెలలు	100	1వతరగతి
3.	T. R No. 56/EE II 80-81 తిరుపతి సమీపంలో వినాయకరెడ్డిపల్లివద్ద 'బి' టైపు నివాసపు క్వార్టర్లు, 21నుంచి 41 వరకు నిర్మాణము.	23470	12నెలలు	100	1వతరగతి
4.	T R. No. 57/EE. II 80-81 తిరుపతి సమీపంలో వినాయకరెడ్డిపల్లివద్ద 'సి' టైపు నివాసపు క్వార్టర్లు 1 నుంచి 25 వరకు నిర్మించుట.	22500	12నెలలు	100	1వతరగతి
5.	T. R. No. 58/EE.II/80-81 —డిటో— నెం. 26 నుంచి 50	22500	12నెలలు	100	1వతరగతి
6.	T. R. No 59/EE.II 80-81 —డిటో— నెం. 51 నుంచి 75	22500	12నెలలు	100	1వతరగతి
7.	T. R No. 60/EE.II/80-81 —డిటో— నెం. 76 నుంచి 94	19100	12నెలలు	100	1వతరగతి

గమనిక :—i నిర్వహించిన పని విలువలో ఏడువుర శాతం వంతున బిల్లులలో తిరివరి చేయబడును.

ii విజయవాడ లభించిన టెండరరు యొక్క ధరావతును టి.టి.డి. నిబంధనలననుసరించి అగ్రిమెంటు పనియందు బ్యాంకుగ్యారంటీ నూర్పు చేయబడును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
తిరుమల-తిరుపతి దేవస్థానము, తిరుపతి

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radha krishna, Vijayawada. Phones: 75667 & 75226.

కేరళ స్టేట్ లాటరీస్

No. 133 Results/80/DSL. Dated : 21—5—1980

తేది 21-5-80న ఇడుక్కి జిల్లాలోని నెడుంకండం పంచాయితీ అప్పర్ ప్రైమరీ స్కూలులో జరిగిన కేరళ స్టేట్ లాటరీస్ 133వ డ్రా ఫలితములు :

మొదటి బహుమతి : రు. 2,00,000/- H-254576
రెండవ బహుమతి : రు. 50,000/- J 161934
మూడవ బహుమతి : రు. 20,000/- H-115177
వాలవ బహుమతి (5) రు. 5 000/-(ప్రతి సిరీస్‌లో ఒకటి)

F	G	H	J	K
108910	331298	112527	236478	239777

అయిదవ బహుమతి [50] రు. 1,000 [ప్రతి సీరీస్‌లో 10].

F	G	H	J	K
341715	247888	125728	130752	115589
409780	417613	420851	147677	187157
243635	198114	200758	263952	123786
330186	449276	340006	133083	329706
254423	329685	452051	431043	393140
200576	364477	240508	220782	425971
446545	269412	253578	151349	357849
152426	437578	215932	418150	176186
245223	192923	314245	428671	152414
143902	403809	428823	287458	215684

ఆరవ బహుమతి [100] రు. 500 [ప్రతి సీరీస్‌లో 20].

	F	G	H	J	K
	102105	110757	108193	253580	375879
	154076	165537	230144	153800	146459
	202745	217339	435268	127828	254171
	119110	298424	257609	375190	196897
	192214	203072	375910	180560	296950
	115857	286252	172441	109486	363930
	156924	174508	172243	314645	392870
	114847	145940	438606	118128	253273
	265431	420422	241898	110554	366771
	340324	160844	250377	385220	180098
	379240	401138	111036	304640	135532
	354271	147186	281116	430885	459708
	132907	267228	252944	419270	199623
	117965	273829	256087	311418	405594
	148722	416941	453373	304786	174911
	344587	253521	412752	292743	125365
	292460	417033	380105	295260	331329
	362237	280071	136605	154072	150703
	197809	162352	248800	107122	126315
	200668	161827	220970	145066	255512

576తో అంతమయ్యే అన్ని టిక్కెట్లకు లక్కీ బహుమతి రు. 100 వంతున

కన్సోలేషన్ బహుమతి గెలుపొందిన నెంబర్లు :—

రు. 500 ఒక్కొక్కటి H254575 H254577
రు. 250 ఒక్కొక్కటి J161933 J161935
రు. 200 ఒక్కొక్కటి H115176 H115178
రు. 100 ఒక్కొక్కటి
F108909 G331297 H112526 J236477
F108911 G331299 H112528 J236479
K239766, K239778.

రు. 50 ఒక్కొక్కటి.

F సీరీస్ 341714	409779	243634	330185	254422
341716	409781	243636	330187	254424
200575	446544	152425	245232	143901
200577	446546	152427	245234	143903
G సీరీస్ 247887	417612	198113	449275	329684
247889	417614	198115	449277	329686
364476	269411	437577	192922	403808
364478	269413	437579	192924	403810
H సీరీస్ 125727	420850	200757	340005	452050
125729	420852	200759	340007	452052
240507	253577	215931	314244	428822
240509	253579	215933	314246	428824
J సీరీస్ 130751	147676	263951	133082	431042
130753	147678	263953	133084	431044
220781	151348	418149	428670	287457
220783	151350	418151	428672	287459
K సీరీస్ 115588	187156	123785	329705	393139
115590	187158	123787	329707	393141
425970	357848	176185	152413	215683
425972	357850	176187	152415	215685

రు. 25 ఒక్కొక్కటి

F సీరీస్ 102104	154075	202744	119109	192213
102106	154077	202746	119111	192215
115856	156923	114846	265430	340323
115858	156925	114848	265432	340325
379239	354270	132906	117964	148721
379241	354272	132908	117966	148723
344586	292459	362236	197808	200667
344588	292461	362238	197810	200669
G సీరీస్ 110756	165536	217338	298423	203071
110758	165538	217340	298425	203073
286251	173507	145939	420421	160843
286253	174509	145941	420423	160845
401137	147185	267227	273828	416940
401139	147187	267229	273830	416942
253520	417032	280070	162351	161826
253522	417034	280072	162353	161828
H సీరీస్ 108192	230143	435267	257608	375909
108194	230145	435269	257610	375911
172440	172242	438605	241897	250376
172442	172244	438607	241899	250378
111035	281115	252943	256086	453372
111037	281117	252945	256088	453374
412751	386104	136604	248799	220969
412753	380106	136606	248801	220971
J సీరీస్ 253579	153799	127827	375189	180559
253581	153801	127829	375191	180561
109485	314644	118127	110553	385219
109487	314646	118129	110555	385221
304639	430884	419269	311417	304785
304641	430886	419271	311419	304787
292742	295259	154071	107121	145065
292744	295261	154073	107123	145067
K సీరీస్ 375878	146458	254170	196896	296949
375880	146460	254172	196898	296951
363929	392869	353272	366770	180097
363931	392871	353274	366772	180099
135531	459707	199622	405593	174910
135533	459709	199624	405595	174912
125364	331328	150702	126314	255511
125366	331330	150704	126316	255513

[బహుమతి గెలుపొందినవారు కేరళ ప్రభుత్వ గెజిట్‌లో తమ నెంబర్లను తుదిసారిగా తనిఖీ చేసుకొనవలెను.]

లక్కీ ప్రైజు గెలుపొందిన టిక్కెట్లు నుంచి ఏజంట్లు బహుమతి 5శాతం వినియోగించబడును. బహుమతి లభించిన టిక్కెట్లు దాఖలపరిచే విషయములో అనుసరించవలసిన నిబంధనలను టిక్కెట్లు వెనుకవైపున చూడవలెను. [ఖచ్చితమైన ఫలితాలను ప్రకటించుములో పొరపాటు తప్పక తీసుకోనబడినది].

గడిష్ట సంఖ్యలో టిక్కెట్లు విక్రయించినందున బహుమతి లభించినఏజంట్లు:—
[1] జి. ఎస్. అగర్వాల్, త్రివేండ్రం. రు. 1000 [2] ఎం. మహమ్మద్‌ఖాన్, త్రివేండ్రం, రు. 500 [3] కె. హెచ్. పటేల్, అహమ్మదాబాద్—1, రు. 500 [4] పి. విద్యాధర్, లక్నో, రు. 250, [5] పల్లవిఫారతి, న్యూఢిల్లీ—24, రు. 250, [6] పి.టి. జోసెఫ్, కొట్టాయం. రు. 150 [7] [ఎ] సి.ఎం. ఆయ్యప్పన్, మంగుళూరు—1, రు. 150 [బి] ఎం. మహాలక్ష్మి, బెంగుళూరు—9, రు 150 [8] జి. సుబ్బయ్య, ఆట్టింగల్, రు. 100 [9] ఎస్ ఆర్. ఆర్ దేవి, క్విలాన్, రు. 100 [10] పి. ఎస్. అబ్దుల్ ఖాదర్, అలెప్పి, రు. 100 [11] పి. ఐ. డ్వైయర్, పలాయి, రు. 100 [12] ఎం. శంగారన్, తోడుపూజా, రు. 100 [13] ఎం. శింగారం కొచ్చిన్—11, రు. 100, [14] అర్. కె. మహమ్మద్, త్రిసూర్—1, రు. 100 [15] బి. వెల్లా, పాల్ఘాట్, రు. 100 [16] ఎ. శంకరన్, బడగర్, రు. 100 [17] పి. కె. మహమ్మద్, కన్నూర్—1, రు. 100 [18] కె. శాంతాకుమారి, పి.ఒ. పాతప్పిరియం వయా మందిరి, రు. 100.

త్వరగా లక్షాధికారి కండి
మా 134 వ డ్రా లో రు. 2 లక్షలు
సమర్పిస్తున్నాము.
టిక్కెట్లు L, M, N, O, P సీరీస్‌లలో
టిక్కెట్టు వెల : రు. 1/- మాత్రమే
డ్రా తేది. 12-6-1980

కె. ఎస్. కృష్ణపిళ్లయ్,
డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీస్.

గుంటూరు పంచాంగం

శ్రీ రౌద్రనామసం అధిశ్యేష ఈ చతుర్దశి: 1980వ సం. మే 28 బుధవారం బహుళ చతుర్దశి: రా 2.14, పాడ్యమి: తె 4.40, వర్జ్యం: ప 8.53 మొదలు, 10.36 వరకు.

1980: సం మే 29 గురువారం గురు: ఈ పూర్వాన్ను: రా 2.58 అనూరాధ: 24.00 వర్జ్యం వ. 8.53 మొదలు, 10.34 వరకు.

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు

1938 - 1972

ఆంధ్రపత్రిక

ఒరులేమని యొరులరించిన
పరమర యత్నపీయమానన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథములెల్లన్
(మహాభారతము)

శ్రీ రౌద్రనామ సం. అధిక జ్యేష్ఠ ఈ చతుర్దశి: బుధవారం

ఈ ద్రిక్త పరిస్థితి

అస్సాంలో పోలీసులు కాల్పులుజరిగి కొందరు ప్రాణాలు కోల్పోయేమేరకు అలజడి చెలరేగడం విషాదకరం. అఖిల అస్సాం అల్పసంఖ్యాకుల విద్యార్థి సంఘంవారు ఇంతకాలం జరుగుతున్న ఉద్యమానికి వ్యతిరేకంగా మరొక ఉద్యమాన్ని లేవదీశారు. కామరూప్, గోల్పారా జిల్లాలలో అలజడి మరింత తీవ్రంగాఉంటే, దారాంగ్, నౌగాంగ్, డిబ్రుగర్ జిల్లాలలోని పరిస్థితి ఉద్రిక్తంగా ఉంది అఖిల అస్సాం విద్యార్థి సంఘం, అఖిల అస్సాం గణ సంగామ పరిషత్‌లవారు ప్రభుత్వమే తమకి వ్యతిరేకంగా ఉరేగింపులని జరుపుతున్నారని ఆరోపిస్తున్నారు కాంగ్రెసు [ఇందిర] కి చెందినవారు కొందరు ఇతరుల ఆగ్రహానికి గురిఅయినట్టువార్తలు తెలుపుతున్నాయి. అస్సాంలో కొన్ని వర్గాలు ఒక వైఖరిని అవలంబిస్తూ ఉంటే మరి కొన్ని వర్గాలు ఈ వైఖరికి వ్యతిరేకంగా ఉండే వైఖరులని ప్రదర్శిస్తున్నారనటంలో సందేహం లేదు. రాష్ట్రీయ స్వయం సేవక సంఘం వారు, వారికి దగ్గరగా ఉండేవారు మొత్తంమీద అస్సాంలో విదేశీయులకి స్థానం ఉండరాదనే ఉద్యమాన్నే బలపరుస్తున్నారని అనిపిస్తుంది. దీనివలన ఈ ఉద్యమానికి మతాభిమానాలే ఆధారం అన్న ప్రచారం జరగటానికి అవకాశం కలుగుతోంది. పశ్చిమ బెంగాలులోని కాంగ్రెసు ఇందిర] వర్గాలే కాకుండా ఇతరులు కూడా అస్సాంలో విదేశీయులు ఉండరాదనే ఉద్యమాన్ని ప్రతిఘటిస్తున్నారు. ఈ విషయంలో శ్రీమతి గాంధీ పార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీలు ఒక పక్షాన ఉన్నాయని అనవచ్చు బెంగాల్‌లోని కాంగ్రెసు [అర్స్] వర్గాలుకూడా ఈ వైఖరినే ఎత్తిపట్టిస్తున్నాయి. స్థూలంగా చెప్పాలంటే అస్సాంలో చెలరేగిన ఉద్యమం క్రమంగా అస్సామీయులు, ఇతరుల మధ్య ఘర్షణగా మాత్రమే కాకుండా అల్పసంఖ్యాకులు, అధిక సంఖ్యాకుల మధ్య ఘర్షణగా కూడా మారిపోతోంది. ఇది భారతదేశానికి కొత్త ఏమి కాదు. ఇక్కడ వివిధ మతాల వారి మధ్య ఎప్పుడూ ఘర్షణలు ఉంటూనే ఉంటాయి. వివిధ భాషలు మాట్లాడేవారు పోట్లాడుకుంటూ ఉంటారు. వేరు వేరు కులాల మధ్య పోట్లాటలు కొంత కాలంగా వార్తలలో అధికంగానే కనిపిస్తున్నాయి. ఒకే రాష్ట్రానికి చెందిన వేరు వేరు ప్రాంతాల వారు తగవులాడుకొనటము సుపరిదయమయిన విషయమే. అయితే అస్సాం ఒక సరిహద్దు రాష్ట్రం కాబట్టి ఇక్కడి వ్యవహారాలకి ఒక ప్రత్యేకత ఉంటుంది. ఈ యదార్థాన్ని గుర్తించటం భారతదేశంలోని వారందరి కర్తవ్యం అంటే తప్పుకాదు. పీడితులని ఇతరులకి వ్యతిరేకంగా రెచ్చగొట్టటం కష్టమయిన పని కాదు. తప్పొప్పుల నిర్ణయం మాత్రం చాలా కష్టమయిన పని.

శ్రీమతి గాంధీ దరలు తగ్గించడం అసాధ్యం: జ్యోతి బాసు

మద్రాసు మే27: తొమ్మిది రాష్ట్రాలలో శాసనసభలకు ఎన్నికలు జరిగిన అనంతరం సమర్పించబడనున్న బడ్జెట్ లోటు పదిహేడు వందల కోట్ల రూపాయలు వుండగలదని భావించబడుతున్నదని, దానివల్ల ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తాము వాగ్దానం చేసిన ప్రకారం ధరలను తగ్గించడం సాధ్యం కాదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు నిన్న పేర్కొన్నారు.

అణ్ణా డి. ఎం. కె. నాయకత్వాన గల ఫ్రంట్‌కు మద్దతుగా యిక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, కొత్త పన్నులు వేసి బడ్జెట్ లోటు పూడ్చవలసి వున్నదని, దానివల్ల జరిగేది పన్నుల భారం పెరగడం మాత్రమేనని ఆయన పేర్కొన్నారు.

తమిళనాడులో అణ్ణా డి.ఎం.కె. ప్రభుత్వం ఏర్పడేందుకు వీలుగా వోటు చేస్తే పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం, అణ్ణా డి. ఎం. కె. ప్రభుత్వం కలిసి కొత్త పన్నులను ప్రతిఘటించగలుగుతాయని, ధరలు మరింతగా పెరగకుండా చేయగ గగుతాయని ఆయన వివరించారు.

అన్ని రాష్ట్రాలలోను ఒకేపార్టీ ప్రభుత్వం అన్న శ్రీమతి గాంధి నినాదం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని శ్రీ జ్యోతిబాసు హెచ్చరించారు. రాష్ట్రాలలో అదే పార్టీకి అధికారమిస్తే, 1977 ఎన్నికల అనంతరం ప్రజలకు ఉన్న కొద్ది పాటి ప్రజాస్వామిక హక్కులను కూడా అవి రద్దు చేస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.

—o.o—

మా ఊరి సమస్య

(ఈ క్రింది మా వూరి సమస్య పంపిన వారందరికీ ఒక నెలలోపాటు ఆంధ్ర పత్రిక పంపుతాము. లేకర్యాన్ని ఎట్టి విజయవాడ—హైదరాబాద్ ఎడిషన్‌లలో ఏదో ఒకటి పంపగలవారు. ఈ సమస్య పోస్టు కార్డులపైన మాత్రమే వ్రాసి పంపవలెను.)

మొటుకు వాండ్ల పలె

1500 కుంది జనాభా. మా పల్లె ఇంత దాకా కరెంటు, బస్ సౌకర్యాలు లేవు.

ఎస్. వెంకటరమణ, మొటుకు వాండ్ల పల్లె, రాయపోటి తాలూకా [జి] —516214

కోమట గూడెం

మా వూరి జనాభా 2500. రోడ్ గ్రంథాలయం, ఆడవారికి మరుగు దొడ్డి సౌకర్యాలు లేవు.

పి. రామమూర్తి, కోమట్లగూడెం పల్లా కారేపల్లి, యర్లంటి తాలూకా [ఖమ్మం] 507122.

కురేళ్ళ గూడెం

సుమారు 5000 జనాభా ఉంటుంది మా వూరికి మరుగు దొడ్లు లేవు.

నెర్కొంటి రత్నారావు కురేళ్ల గూడెం, ఏలూరు తాలూకా [ప.గో.]

కార్మికులు - కరువు భత్యం

1939- 5 మధ్య రెండవ ప్రపంచ యుద్ధంజరుగుతున్న కాలంలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయి కార్మికుల జీవన వ్యయం గుర్తించనంతగా అధికమైంది. ఈ పరిస్థితిని తట్టుకోవడానికి వీలుగా తమ వేతనాల పెంపుదల కొరకు కార్మిక వర్గం చేసిన ఆందోళనల ఫలితంగా నా ప్రభుత్వం కరువు భత్యం అనే ప్రత్యేక భత్యాన్ని ఏర్పాటు చేసింది.

వస్తువుల ధరలు పెరిగినందువల్ల ఏర్పడిన కరువు పరిస్థితులను కార్మికులు తట్టుకునేందుకు వీలుగా ఈ కరువు భత్యం ఉద్దేశింపబడింది అయితే ఈ కరువు భత్యం మనదేశంలో తప్ప మరి యే దేశాలలోనూ లేదు.

వస్తువుల ధరలు పెరిగినంత మేరకు కరువు భత్యం కార్మికులకు లభించడం లేదు. అందువల్ల ధన రూపంలో కార్మికుల వేతనాలు పెరిగినట్లు కనుపించినా నిజ వేతనం మటుకు నానాటికీ తరిగిపోతున్నది ఈ క్రింది పట్టికను పరిశీలిస్తే 1961—71 ల మధ్య కార్మికునిధన వేతనంలో కేవలం సగ భాగం మాత్రమే నిజ వేతనంగా అతనికి లభించింది.

సంవత్సరం	ధనరూప వేతనసూచిక	నిజరూప వేతనసూచిక
1961	100	100
1962	106	103
1963	109	103
1964	114	94
1965	127	97
1969	166	98
1971	183	98

[యోజన 15—6—74]

మన దేశంలో మూల తన్నా [బేసిక్ సేలరి] కరువు భత్యాన్ని విడివిడిగా చూపుతున్నందువల్ల మూల వేతనం ఆధారంగా కార్మికులు కరువు భత్యాన్ని పొందుతున్నారు. ఇతర దేశాలలో కరువుభత్యం లేనందువల్ల ధరలుపెరిగినప్పుడల్లా వారిమూలవేతనంలో ఇంత శాతమని నిర్ణయించబడి వారి వేతనాలు పెంచబడతాయి.

కొన్ని దేశాలలకి వస్తువుల ధరలకన్నా వేతనాలు అధికంగా పెరగడం జరుగుతుంటే మన దేశంలో దానికి భిన్నంగా జరగడం గమనించవలసిన విషయం. 1969—73ల మధ్య కొన్ని దేశాలలో వస్తువుల ధరలు పెరుగుదల, వేతనాల పెరుగుదల ఈ విధంగా ఉంది.

దేశం	వస్తువుల పెరుగుదల శాతం	వేతనాల పెరుగుదల శాతం
ఇండియా	50	20.30
ఇంగ్లాండు	45	67.5
అమెరికా	25	37.5
జపాన్	40	87.5
పశ్చిమ జర్మనీ	37.5	40
ఫ్రాన్స్	32.5	65
బెల్జియం	10	75
ఇటలీ	47.5	62.5
కెనడా	35	45
ఆస్ట్రేలియా	30	52

కేవలం మూల వేతనమే అధారంగా కరువుభత్యం పొందుతున్న మన కార్మికులు ఆర్థికంగా చితికిపోతున్నారు. రోజురోజుకూ వస్తువులధరలు పెరిగిపోతున్న ఈ రోజులలో అప్పటి వరకు పొందుతున్న కరువు భత్యాన్నికూడా మూల వేతనంగా పరిగణించినట్లయితే కొంత వరకు న్యాయంజరిగే అవకాశం కలుగుతుంది.

పే కమీషన్‌లో లేక వేజబోర్డులో ఏర్పాటు కాబడినప్పుడు వారి నివేదికల నాధారంగా కరువు భత్యాన్ని మూలవేతనంలో కలిపి క్రొత్తస్కేళ్లను నిర్ణయించడం జరుగుతున్నది. రిటైరైనఉద్యోగులకు మాత్రం కరువు భత్యంలో కొంత భాగాన్ని మూల వేతనంగా పరిగణిస్తున్నందువల్ల వారికి పదవీ విరమణ సదుపాయాలలో కొంత సౌలభ్యంకలుగుతున్నది.

నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల వల్ల ఏర్పడిన పరిస్థితి నుండి నూటికి నూరుపాళ్ళు కరువు భత్యం కార్మికులకు పంజూరు చేస్తే, మిగతా ఏర్గాలవారిపై భారం అధికమై ప్రవ్యయం ఏర్పడుతుందన్న ఆర్థిక శాస్త్రవేత్తల పరిశీలన అర్థవంతమైనదైనా జీవనం తక్కువ వేతనం పొందుతున్న వారికైనా పూర్తి ఆర్థిక రక్షణను కల్పించాలి.

కరువు భత్యం పెంచడంలో కూడా ఒకే రకమైన పద్ధతి లేదు. ప్రభుత్వోద్యోగులకు వో విధంగానూ, పారిశ్రామిక రంగంలోని కార్మికులకు మరొక రికంగాను కరువు భత్యం పెంపుదలజరుగుతున్నది. ద్రవ్యోల్బణం పరిస్థితి వల్ల లుబుమానులు లాభంపొందగలుగుతున్నారు. వస్తువుల ధరలు పెరగడం వల్ల కార్మికులు ఇప్పుడున్న కరువు భత్యాన్ని సరిగా తీసుకుని యజమాని పరల వస్తువుల ధరలను పెంచడం పరిపాటి. ఇదొక విషవలయం.

కరువు భత్యాన్ని పెంచి ఏదో ఒక వర్గం వారికి కొద్దిపాటి ఆర్థిక రక్షణను కల్పించడం కన్నా ధరలను స్థంభింపచగలిగినప్పుడు అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది. నిత్యావసర వస్తువుల ఉత్పత్తిని అధికతరం చేసి, వీటి పంపిణీని పూరిగా ప్రభుత్వమే స్వీకరించి, మధ్య దళారులను లోగించినపుడు ధరలు ఆకాశాన్నంటే అవస్థ తప్పుతుంది. అయితే ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ సక్రమంగానూ పటిష్టంగానూ ఏర్పడి లవినీతికి అలవాలం కానప్పుడే అశించిన ఫలితాలు చేకూరతాయి.

— ఆలూరు సుభాస్ బాబు

నెల్లూరు జిల్లాలో స్వయం ఉపాధి కల్పనాకార్యక్రమం

వెంకటగిరి, మే 27: నెల్లూరు జిల్లాలో షెడ్యూలు తరగతులు, నిమ్న జాతులు, తదితర బలహీన వర్గాలకు చెందిన విద్యావంతులైన నిరుద్యోగులకు ప్రత్యేకంగా స్వయం ఉపాధి కల్పన పథకము రూపొందింపబడింది. ఈ పథకం అమలుకు 78 లక్షల రూపాయలు కేటాయింపబడింది. ఈ పథకం క్రింద పరిశ్రమలు, వ్యాపారం చేయుటకు అభ్యర్థులకు మూలధనం 20 శాతము, మిగతా 80 శాతము జాతీయ బ్యాంకుల ద్వారా బ్యాంకు రూపేణా ఆర్థిక సహాయము చేయబడుతుంది. నెల్లూరు జిల్లాలో పరిశ్రమల శాఖ యింతవరకు 70 మంది అభ్యర్థులకు ఒకటిన్నరలక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందచేసినదని తెలియవచ్చింది. [స్వ.వి.]

కొవ్వూరు తాలూకాలో గృహాలకు శంకుస్థాపన

వెంకటగిరి, మే 27: నెల్లూరు జిల్లా కోవూరు తాలూకా సీతారామపురం కాలనీలో 59, వేగూరు, అరుందతీయవాడలో 28 ఇళ్ల సమూహాల నిర్మాణానికి సుమారు 19 వ తేదీన సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టరు శ్రీ జె. నారాయాణ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జి కలెక్టరు శ్రీ ఎస్. వి. ప్రసాద్ అధ్యక్షత వహించారు.

షెడ్యూల్డు తరగతులకు చెందిన 20 కుటుంబాల వారికి, 38 గిరిజన కుటుంబాల వారికి 15 ఎకరాల భూమిలో కొబ్బరి చెట్లు మొదలయినవి నాటుకొనుటకు 2వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయబడునని బ్లాక్‌డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ ఎం. వెంకటేశ్వర్లు తెలియజేశారు. (స్వ.వి)

నూతన కార్యవర్గం

ఒంగోలు, మే 27: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సినిమా ఆపరేటర్లు, అర్టిస్టుల పోటోగ్రాఫర్ల సంఘం ప్రకాశంజిల్లా శాఖ అత్యవసర సమావేశం శ్రీ బి. గంగిరెడ్డి అధ్యక్షతన జరిగింది. జిల్లా సంఘానికి ఈ క్రింది వారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అధ్యక్షుడు: శ్రీ వేమూరి వై. వి. రావు, ఉపాధ్యక్షుడు శ్రీ పి. సుందరరామయ్య, కార్యదర్శి: శ్రీ కె. కోటేశ్వరరావు, కోశాధికారి, శ్రీ వి. సుబ్బారావు, కార్యవర్గ సభ్యులు: శ్రీ బి. రామచంద్రరావు శ్రీ ఎ. డి. సెలార్, శ్రీ టి. హనీక్యరావు.

శ్రీ కొలవెన్ను వర్ధంతి

నరసరావుపేట, మే 27: ప్రముఖ స్వాతంత్ర్య యోధులు, సాహితీవేత్త, "త్రివేణి" పత్రికా స్థాపకులు అమరజీవి శ్రీ కోలవెన్ను రామకోటేశ్వరరావు దశమ వర్ధంతి స్థానిక అభ్యుదయ కళాభారతివారి ఆధ్వర్యములో జరిగినది. సభకు శ్రీ కొప్పరపు సత్యనారాయణ అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కె. సూర్యనారాయణరెడ్డి, టి. వెంకటేశ్వరరావు రవీంద్రనాథ్, యార్లగడ్డ శర్మ మున్నగు ప్రముఖులు వారి సాహితీ సేవను గురించి వారి అస్తిని చాలవరకు "త్రివేణి" పత్రిక నడుపుటకు అర్పించిన సంగతి, వారి జీవితం విశేషములను వివరించారు.

వారి స్వప్నమైన "త్రివేణినిలయం" యిప్పుడు పూటకూళ్ళ యింటాగా మారిన దని ఆ దుస్థితినుండి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ వారు తగు మార్పులను మూల్యమును చెల్లించి అందు గ్రంథాలయం నడుపగలందులకు కృషి జరుపుటకు పూనుకొనవలసినదిగా శ్రీ మల్లి పెద్దిశ్రీ మధుసూదనరావు చే తీర్మానం ప్రతిపాదింపబడి ఏకగ్రీవంగా ఆమోదింపబడినది. (స్వ.వి)

తాళ్ళ రేవు సమితి సప్త-చుల సమావేశం

కాకినాడ, మే 27: శ్రీ బిరుదా సూర్యనారాయణమూర్తి ఎం ఎల్. ఎ. తాళ్ళ రేవు పంచాయితీ సమితి సర్పంచుల సమావేశము లో మాట్లాడుతూ బలహీనవర్గాల కిచ్చిన 1507 యిండ్ల స్థలాలు చదును చెయ్యడం జరిగిందనీ, 827 యిండ్లు 1979—80 లో నిర్మింపబడ్డాయనీ చెప్పారు. 1980—81 సం లో 1141 యిండ్ల స్థలాలు చదును చేయడం నిమిత్తము మంజూరు చేయబడ్డాయన్నారు. గత సంవత్సరము: విజయరం గ్రామం ఉత్తమ పంచాయితీగా ఎన్నికై నట్లు వెల్లడిచేశారు 5175 ఎకరాలలో పొచ్చు దిగుబడి నిచ్చే విత్తనము, 2590 ఎకరాలలో పూత చైసాకి, పి.ఎన్. 16 తరగలూ సమితిలో ప్రవేశపెట్టి పంపిణీ చేస్తున్నారు. శ్రీ ఎం.నాగేశ్వరరావు బి. డి. ఒ. తెలియజేశారు. కలెక్టరు నిరోధక మందులని నిల్వ చేసుకోవలసిందిగా సర్పంచులను కోరారు.

శ్రీ చిక్కం రామారావు కాకినాడ తహసీల్దారు, డాక్టరు ఎస్. జీవరాంగరం, శ్రీ యార్లగడ్డ కొండలరావు సర్పంచి బొల్లంగి కూడా ప్రసంగించారు. (స్వ.వి)

నెల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ యూనిట్స్ సంఘం

నెల్లూరు, మే 27: నెల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేటు యూనిట్స్ పారిశ్రామిక అధ్యక్షుడుగా శ్రీ టి. వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు గా శ్రీ వై. రామసుబ్బారెడ్డి, కార్యదర్శిగా శ్రీ జి. రాధాకృష్ణ, సంయుక్త కార్యదర్శిగా శ్రీ పి. ఎస్. రామకృష్ణప్రసాద్, కోశాధికారిగా శ్రీ బి. వెంకటనారాయణ ఎన్నికైనారు.

శ్రీశైలంలో "సాహితీ భారతి"

శ్రీశైలం, మే 27: శ్రీశైలంలో సాహితీ భారతికి ఆచార్య దివాకర్ల వెంకటావధాని మే 15వ ప్రారంభోత్సవం చేశారు.

సాహితీ భార అధ్యక్షుడుగా శ్రీ పిర మాచనేని సోమశంకరరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ జయరామన్, శ్రీ జయచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎం. వి. శివరామిరెడ్డి సంయుక్త కార్యదర్శిగా శ్రీ ఎ. సర్వనారాయణ ఎన్నుకున్నారు.

మహా వారంపై ఆచార్య దివాకర్ల మూడు రోజులు ఉపన్యాసాలు చేశారు.

శ్రీ పుల్లయ్య, శ్రీ భీవరాంరెడ్డి ఆచార్య దివాకర్లను కూడా పాడుతూ పరిచయించారు.

వండిట్ శివశర్మ మృతికి డాక్టరి చలం సంతాపం

ఖండవల్లి, మే 27: రాష్ట్రపతి గౌరవ వైద్యులు, మాజీ ఎం. పి., వైద్య రత్న పండిట్ శివశర్మ మృతి పట్ల వైద్య ప్రచార సంఘ కార్యదర్శి డాక్టర్ కె. వి. చలం సంతాపం ప్రకటించారు.

బాపట్లలో సాహిత్య సభ

బాపట్ల, మే 27: షేక్‌స్పియర్ క్లబ్ పేటపాలెం వారు తమ కార్యక్రమాలలో భాగంగా ప్రకటించిన ప్రకారం స్థానిక పబ్లిక్‌లైబ్రరీ సమీప ఆఫీసు ప్రాంగణంలో రెండురోజులు ఉపన్యాసాలు నిర్వహించారు. మొదటి సభకు శ్రీ బొడ్డువల్లి నరహరిశాస్త్రి అధ్యక్షత వహించగా పాత్రికేయులు శ్రీ అచ్యుతుని బాలకృష్ణమూర్తి "మన సంస్కృతి—విజ్ఞాన శాస్త్ర" అనే అంశం మీద ఉపన్యసించారు.

రెండవ సభకు క్లబ్ అధ్యక్షులు శ్రీ కె. వి. రమణ రావు అధ్యక్షతన శ్రీ బి.నరహరిశాస్త్రి కింగ్ లేర్' రచనా వైశిష్ట్యము పాత్ర పోషణ, తాత్విక దృష్టిలనే అంశం మీద మాట్లాడారు.

క్లబ్ కార్యదర్శి శ్రీ బి. వి. రాఘవేంద్ర రావు క్లబ్ ఆశయాలను వివరిస్తూ వందన సమర్పణ చేశారు. [స్వ.వి]

చీరాలలో 5 హెచ్ పథకం

చీరాల, మే 27: స్థానిక రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 5 సంవత్సరముల లోపు బిడ్డలకు, పోలియో, టిఫుల్ యాంటిజన్ యింజక్షన్లు యిచ్చి ఉచిత వైద్య సౌకర్యం కలిగించే పథకానికి, స్థానిక ప్రభుత్వఆస్పత్రి డాక్టరు శ్రీ ఆర్. రామస్వామి ప్రారంభోత్సవం చేశారు. అంతర్జాతీయ రోటరీ సంస్థ చేపట్టిన హెల్త్, హంగర్, హ్యూమానిటి [3 హెచ్] ప్రాగ్రాం క్రింద యిది నడుపబడుతుందని ప్రతి బుధవారం మందులు యివ్వబడతాయని రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీ కోట గోవిందరాజులు తెలియజేశారు. డాక్టరు రామస్వామి జనాభా సమస్య కుటుంబ సంక్షేమ పథకం గూర్చి ప్రసంగించారు. డా. ఎ. ఎస్.చంద్ర, డా. జి. సుబ్బారావు ప్రభృతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. [స్వ.వి]

కొవ్వూరు ఆంధ్రకేసరి యువజన సంఘం

కొవ్వూరు, మే 27: కొవ్వూరులోని ఆంధ్రకేసరి యువజన సంఘం మాసిక కార్యవర్గం ఎన్నుకోబడింది.

అధ్యక్షులుగా శ్రీ సత్యవరపు గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులుగా శ్రీ దువ్వి శంకరరావు, సెక్రటరీగా శ్రీ పరికేటి వెంకన్న జాయింటు సెక్రటరీగా శ్రీ లంక రాంబాబు, కోశాధికారిగా శ్రీ డి. సింహాద్రి ఎన్నికైనారు.

శ్రీయుతులు రాపాక వెంకటరావు, దువ్వెన సత్యన్నారాయణ, పచ్చిపాల పుల్లేశ్వరరావు, యిడదానుల సత్యన్నారాయణ డైరెక్టర్లుగా ఎన్నికైరి.

సభలు సమావేశాలు

విత్తూరు, మే 27: 80లో నూతన పాటి సాపాతి సత్కారం పొందిన ఇన్‌క్రెడిబుల్ గాడన్ నవల రచయిత డాక్టర్ కేశవ రెడ్డికి మే 29 వ తేదీన జిల్లా పరిషత్ ఫ్లాటింగు హాలులో బహుమతి ప్రదానం జరుగనుంది.

బహుమతి ప్రదానోత్సవ సభకు పార్లమెంటుసభ్యుడు శ్రీ పి. రాజగోపాలనాయుడు అధ్యక్షత వహిస్తారు.

ముఖ్య అతిథులుగా శ్రీ విహారి, శ్రీ వల్లంపాటి వెంకటసుబ్బయ్య విచ్చేస్తారు.

శ్రీ ఎస్. సుబ్రమణ్యస్వామి నాయుడు (కీ.శే. గంగాధరం తండ్రి) రచయితకు రు.1116 బహూకరిస్తారు.

వార్తాకదంబం

అరణ్య కాండ

యామిజాల పద్మనాభస్వామి

55 వ సర్గ

పరిక్షిప్తా, సమాక్షిణ
లంకేయం శతయోజనా
సయాం ధర్షయితుం శక్యా
సేంద్రైరపి సురాసురైః 19
వేలకొలది క్రూరులూ, శూరులు పీరులూ రాక్షసులు "యుగళమంగళమూ కాపాడుతూన్నది లంక సూరు యోజనాల పరిమితి గలది. దీనిని ఇంద్రుడితో సహా సురాసురులందరూ ఎత్తి వచ్చినా సరి చూడలేరు.

న దేవేషు న యక్షేషు
న గంధర్వేషు పక్షిషు
అహం పశ్యామి లోకేషు
యోమ్ వీర్య సమోభవేత్ 20
దేవయక్ష గరుడ గంధర్వులలో నాతో సమంగా చెప్పదగిన వీరుడు ఎక్కడాని పించదు [లేదు.]
రాజ్యభ్రష్టేన దీనేన
తాపసేన గతాయుషా
కిం కరిష్యసి రామేణ
మాసు షేణా బలేజసా 21
రాజ్యభ్రష్టుడు, దీనుడు, తాపసుడు, అల్ప జీవి అయిన నర మాత్రుడు రాముడు. వాడిలో నువ్వేమి సుఖపడతావు?

[సశేషం]

ఇన్‌స్పెక్టర్ ఈగిల్

* బొమ్మలు: ప్రదీప్ సారె * "ఛూతగ్గయా" *



శ్రీశైలంలో "నాహితీ భారతి"

శ్రీశైలం, మే 27: శ్రీశైలంలో సాహితీ భారతికి ఆచార్య దివాకర్ల వెంకటావధాని మే 15వ ప్రారంభోత్సవం చేశారు.

సాహితీ భార అధ్యక్షుడుగా శ్రీ పిర మాచనేని సోమశంకరరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ జయరామన్, శ్రీ జయచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎం. వి. శివరామిరెడ్డి సంయుక్త కార్యదర్శిగా శ్రీ ఎ. సర్వనారాయణ ఎన్నుకున్నారు.

మహా వారంపై ఆచార్య దివాకర్ల మూడు రోజులు ఉపన్యాసాలు చేశారు.

శ్రీ పుల్లయ్య, శ్రీ భీవరాంరెడ్డి ఆచార్య దివాకర్లను కూడా పాడుతూ పరిచయించారు.

లేఖలు

రాజ్యాంగ సవరణలు

ఆర్యా, 1977 సం. జనవరిలో జనులురోజికి నిచ్చిన 42వ రాజ్యాంగ సవరణ నాటి శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వంచే ప్రవేశ పెట్టబడి పార్లమెంటు, శాసన సభ్యుల పదవీ కాలాన్ని అయిదు నుండి ఆరేళ్లకు పెంచడం, ప్రజల ప్రాథమిక హక్కులు హరింపబడుటం, కోర్టులకు వెళ్లే హక్కు రద్దు చేయబడటం, ప్రజాస్వామ్యం కన్న, ప్రజల ప్రాథమిక హక్కుల కన్న ప్రభుత్వ విధానాలకు సంబంధించి ఆధిక తర ప్రాముఖ్యత యివ్వడం జరిగింది. అత్యవసర పరిస్థితి సృష్టింపబడి దేశ ప్రజలు తమ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను కోల్పోయారు. 42 వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆపరిచిన నియంతృత్వపు నీరు నీడం నుండి భారత జాతికి విముక్తి ప్రసాదించి ప్రజాస్వామ్యపు స్వేచ్ఛా వాయువులను పీల్చడానికి అవకాశంకలుగచేసింది నాటి జనతా ప్రభుత్వం 44 వ రాజ్యాంగ సవరణ ద్వారా. పార్లమెంటు రాజ్యాంగ యొక్క సృష్టి మాత్రమే. కనుక రాజ్యాంగ యొక్క మౌలిక స్వరూపాన్ని మార్చే హక్కు పార్లమెంటుకు వుండ కూడదు. పార్లమెంటు సభ్యులు ప్రజా ప్రతినిధులే కాని ప్రజాభిప్రాయ ప్రతినిధులు మాత్రం కాదు. ప్రజాభిప్రాయ సేకరణ లాంటి పద్ధతుల ద్వారానే రాజ్యాంగ సవరణ తలపెట్టాలి.

పవిత్రమైన రాజ్యాంగాన్ని సవరించటంలో పార్లమెంటుకు తిరుగులేని అధికారాలనిచ్చిన 42 వ రాజ్యాంగ సవరణలోని 55 వ సెక్షన్, 4వ సెక్షన్‌లు చెల్లవని సుప్రీం కోర్టు తీర్పు యివ్వడం చారిత్రాత్మకమైన విషయం.

నాడు 42 వ రాజ్యాంగ సవరణ ప్రవేశ పెట్టి అంశాలు జరిపిన శ్రీమతి గాంధియే నేడు కూడా అధికారంలో వుండడం జరిగింది. పార్లమెంటులో మెజారిటీ వున్నంత మాత్రాన రాజ్యాంగ సవరణలు తమ యిష్టమొచ్చినరీతిలో ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోకుండా చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయం కాదు. అధికారంలో వున్న పార్టీకి సుప్రీం కోర్టు అణగినమణగి వుండాలనే ఆలోచన విడనాడి ప్రభుత్వం పట్టదలకు పోకుండా దేశంలో అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు తీర్పును గౌరవించవలసిందిగా కోరుచున్నాను.

జాలూరు ఆదిశేషు, మైలవరం, [కృష్ణా]

సీతంపేట సమస్యలు

ఆర్యా, మమూరు 4 వేల జనాభా కల్గిన మా సీతంపేట గ్రామ ప్రజలు అన్ని సమస్యలతో పతనావస్థ పాలుతున్నారు. మా గ్రామానికి నూట ఒక్క చెరువులున్నా వేసవి కాలం వస్తే ఒక్క చెరువులోకూడా త్రాగటానికి మంచి నీరు ఉండదు. ప్రభుత్వం ఏదో చిన్న బోరు వేశారు. కానీ విద్యుచ్ఛక్తి కొరత వల్ల మంచి నీటికి కొరతగానేఉంది మా గ్రామమునకు కనీసం గ్రంథాలయం కూడా లేదు. ఏవైనా పుస్తకాలు తెచ్చుకోవాలంటే ఇచ్చటకు రెండు మైళ్ళ దూరంలో ఉన్న గుంజిగొలవు గ్రామం వెళ్లాలి. స్త్రీలకు సరుగు దొడ్లు లేవు. ముఖ్యంగా మా సీతంపేట రైల్వే స్టేషనులో నెలకుషమారు ఆరు వేల మంది ప్రజలు ప్రయాణం చేస్తుంటారు. ఒక్క మే మాసంలో 1979 లో ఈ ఆరువేలమంది ప్రయాణం చేస్తుంటారు. కానీస్టేషన్‌లో మంచి నీటి సదుపాయం లేక పోవుట వలన ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున ప్రభుత్వం వారు వెంటనే మా స్టేషనుకు ఒక వాటర్ నెల్ వేయాల్సిందిగా అభ్యర్థిస్తున్నాను మా గ్రామంలోని పై సమస్యలన్నింటి సానుభూతితో పరిశీలించి తగిన చర్యలు గైకొన వలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

చద

అస్సాంలో పలుచోట్ల మైనారిటీ వర్గాల ప్రదర్శనలు; పోలీసు కాల్పులు: కర్ఫ్యూ

గౌహతి, మే 27 : అస్సాం ఆందోళనోద్యమ నాయకులకు, ప్రభుత్వానికి మధ్య సమావేశం జరిగే సమయాలు మెరుగుపడ్డాయి.

ఈ సమావేశం ప్రతిష్టంభన తొలగిపోయి సంప్రతింపులు కొనసాగే అవకాశం ఉండగలదని భావిస్తున్నారు. మూడవ వక్తం వారు ఈ సమావేశం కోసం గట్టిగా కృషి చేస్తున్నారు. ఇదిలా ఉండగా అఖిల అస్సాం విద్యార్థి సంఘం నాయకులు తాజా పరిస్థితిని సమీక్ష చేస్తున్నారు. భవిష్యత్ కార్యాచరణపై చర్చించుకుంటున్నారు.

విద్యార్థి నాయకులుగాని, ప్రభుత్వం గాని ఎటువంటి హామీలు ఇవ్వనప్పటికీ రాజీ ప్రయత్నాలకు అవకాశాలు కలవని తెలుస్తోంది.

విద్యార్థి సంఘం కార్యవర్గం ఈనెల 28వ తేదీన అత్యవసర సమావేశం జరుపుతోంది. ఇదిలా ఉండగా అస్సాం గవర్నర్ తన ఉన్నత సలహాదారులను, సైన్యాధికారులను సమావేశపరచి తాజా పరిస్థితిపై చర్చించారు. నిన్న నాలుగు జిల్లాలో దహనకాండ, గృహ దహనాలు జరిగాయి.

దరిమిలా నిన్న కర్ఫ్యూ విధించబడింది. మైనారిటీ వర్గానికి చెందిన 25 వేల మంది ప్రజలు నిన్న కర్ఫ్యూను ధిక్కరించి బార్‌పేట రోడ్ అనే చిన్న పట్టణంలో ప్రవేశించారు. వారి రాక సందర్భంగా మూడు గంటల సేపు కర్ఫ్యూ సడలించబడింది.

ఇంఫాల్‌లో ప్రదర్శనలు

మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో నిన్న రెండు ప్రదర్శనలు జరిగాయి. మహిళలు ఒక ప్రదర్శన జరిపారు. విదేశీయులను లాంగించాలని కోరుతూ ఉపాధ్యాయులు మరొక ప్రదర్శన జరిపారు. వీరు 'విదేశీయులారా వెళ్లిపోండి' అంటూ నినాదాలు చేశారు.

జ్యోతిబాసు ప్రకటన

అస్సాంలోని వివిధ పట్టణాలలో భాషా మత అల్ప సంఖ్యాక వర్గాల వారు తమపై జరుగుతున్న అత్యాచారాలను నిరసనగా నిన్న ప్రదర్శనలు జరపడాన్ని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు గెడు సమర్థించారు. తమ ప్రయోజనాలు కాపాడబడేందుకు మైనారిటీ వర్గాల వారు శాంతియుతంగా ఉద్యమాన్ని నడిపే హక్కు కలదని ఆయన అన్నారు.

మద్రాసులో ఎన్నికల ప్రచారం కేంద్ర బృందాలుచేత ముందు జ్యోతిబాసు కింకర్తవ్యవిమూఢావస్థలోనే విదేశీయులపై మాట్లాడుతూ, ఈనెల 31వ తేదీన ఢిల్లీలో జరిగే సమావేశంలో అన్ని పార్టీల వారు ఒక అంగీకారానికి వస్తే బాగుంటుందని, అస్సాం సమస్యను శాంతియుతంగా పరిష్కరించి అవుతుందని అన్నారు.

న్యూఢిల్లీ—లియోఖార్, ఇంఫాల్—ముజఫర్‌పూర్ నుంచి ఆకస్మికంగా ప్రత్యేక విమానాల్లో నిష్క్రమించబడ్డారు. ఈ పరిణామాలు తీవ్రమైనవని, 1971 తర్వాత బంగ్లాదేశ్ నుంచి వచ్చిన వారిని తిరిగి బంగ్లాదేశ్‌కు పంపడం సాధ్యం కాదని ఆయన పేర్కొన్నారు.

అస్సాం ఉద్యమాన్ని సడుపుచ్చు వారు దేశ సమైక్యతకు ఏర్పడిన ముప్పును గుర్తించలేదని ఆయన విమర్శించారు.

ఉప్పురగూడెం ప్రమాదంలో రు. 15 లక్షల ఆస్తి దగ్ధం

[స్వకీయ విలేకరి]

గుడివాడ, మే 27 : ఇక్కడికి 225 కి. మీ దూరంలోని ముదిపర్రు సమీపంలోగల పెదగొన్నూరు ఇరువురు గ్రామమైన ఉప్పురగూడెంలో మొన్న జరిగిన అగ్ని ప్రమాదం పిటకులకు విదితమే. అధికారుల అంచనాల ప్రకారం ఆస్థినష్టం సుమారు 11 లక్షలు. ఈ అగ్ని ప్రమాదంలో 113 ఇళ్లు దగ్ధం కాగా, రు. 4 లక్షల 82 వేల విలువగల 6880 బస్తాల ధాన్యం రు. 60 వేలు విలువగల వ్యవసాయ పనిముట్లు, రు. 1లక్ష 60 వేల నగదు, రు. 3,500 విలువగల 19 బస్తాల నియ్యంలో సహా 1791 కోళ్లు, ఒక గెదెలూ 20 బాతులు, 6 మేకలు కాలి బూడిదయిపోయాయి. అనధికారికంగా ఈ అగ్ని ప్రమాదం స్థూలం రు. 15 లక్షలు ఉంటుందని అంటున్నారు.

ఆ గ్రామ పాలనాధికారి నర్సాపురం తాలూకా 2 వేల బస్తాల ధాన్యం సత్యనారాయణ తాలూకా 500బస్తాల ధాన్యం ఈ అగ్ని ప్రమాదంలో దగ్ధమయ్యాయి. ఈ పంట ధాన్యం పంటలు సరితీరిగా సందటం మూలంగా ప్రతి ఇంటి లోనూ 40 నుండి 50 బస్తాల ధాన్యం ఉంటుందని, అని ఈ అగ్ని ప్రమాదానికి గురయ్యాయని అనధికారికంగా తెలుస్తున్నది. అగ్ని ప్రమాదం జరుగుతున్న సమయంలో బాధితులు తమ సామానులు కొద్దిగా బయటకు తీసుకొని, వాటిని ప్రమాదాన్ని చూడడానికి వచ్చిన వారు కొందరు తస్కరించినట్లు వాపోయారు.

ఈ అగ్ని ప్రమాదంలో ఒక మేక, ఒక దూడా యిల్లు కూడా దగ్ధమయ్యాయి. అగ్ని ప్రమాదం జరుగుతున్న సమయంలో బయటకు రాబోయి విపరీతమైన ఒక వృద్ధుడికి కాళ్లు కాలినవి. అతనికి రక్షించడానికి వెళ్లిన ఒక వ్యక్తికి కూడా గాయాలు తగిలాయి. విద్యుచ్ఛక్తి షార్ట్ సర్క్యూట్ ఈ అగ్ని ప్రమాదానికి కారణంగా చెప్పబడుతున్నది.

అగ్ని బాధితులకు పెదగొన్నూరు ఎలిమెంటరి స్కూలులో నివాసం కల్పించి వారికి మాజీ ఎం. ఎల్. ఎ. శ్రీ కాజ రామనాథం సోడరులు మొన్న, నిన్న భోజనం ఏర్పాట్లు చేశారు. గుడివాడ ఆర్.డి.ఓ శ్రీ కె వెంకట్రావు పరాలాలు సేకరించి, అగ్ని బాధితులకు భోజన వసతికి సహాయపడ్డారు.

బందర పార్లమెంటు సభ్యుడు శ్రీ మాగంటి అంకినీడు నిన్న ప్రమాదస్థలానికి వెళ్లి అగ్ని ప్రమాదానికి గురయిన బాధితులను పరామర్శించారు.

బెలోనియాలో పోలీసు కాల్పులు

అగర్తలా, మే 27: బెలోనియాలోని త్రిపుర సాయుధ పోలీసు దళాల బారికాస్సు సైనా, పోలీసు స్టేషన్‌పైన దాడిచేసిన నిరాకలను చెదరగొట్టడానికి పోలీసులు నిన్న 25 రౌండ్ల కాల్పులు జరిపారు.

ఈ కాల్పులలో ఏడుగురు గాయపడ్డారు. నిలో కొందరి పరిస్థితి విషమంగా వున్నది. బెలోనియాలోని కాంగ్రెసు జాతీయ నాయకులు నాయకత్వం వహించిన ప్రదర్శకులపై దుర్వర్తనానికి దిగి పోలీసు స్టేషన్‌పైదాడిచేసి మిలారని, పోలీసు స్టేషన్‌ను ధ్వంసం చేశారని, త్రిపుర సాయుధ పోలీసు దళం వారన్నారు. వారిపై కూడా దాడిచేసి నాటిని తుపాకులబట్టడానికి ప్రయత్నించారని అధికార ప్రకటనలో పేర్కొనబడింది.

ద. మ. రైల్వేలో మీటర్‌గేజిని బ్రాడ్‌గేజిగా మార్చే పథకం: రైల్వేమంత్రి ప్రకటన

హుబ్లి, మే 27 : దక్షిణ రైల్వేలోని, దక్షిణమధ్య రైల్వేలోని గల మీటరు గేజి రైల్వేలను, బ్రాడ్‌గేజిగా మార్చు చేసేందుకు సుమారు 1600 కిలో మీటర్ల మీటరు గేజి రైల్వేలను సర్వేచేసే పని రైల్వేల సహాయ మంత్రి శ్రీ సి. కె. జాఫర్ షరీఫ్ విలేకరులకు ఇరిసిన పత్రికా గోష్ఠిలో తెలియజేశారు.

దక్షిణ రైల్వేలో 1046 కిలో మీటర్లు, దక్షిణమధ్య రైల్వేలో 560 కిలో మీటర్లు సర్వే చేయబడతాయని, వాటిలో మైసూరు—బెంగుళూరు, లోండా—వాస్కో, చిక్‌జరూర్—చిత్రదుర్గ మీటరుగేజి సెక్షన్లు కూడా ఉన్నవని మంత్రి పేర్కొన్నారు.

హుబ్లి—బెంగుళూరుల మధ్య రెండు మూడు మాసాలలో అదనంగా మరో రైలు వేయబడుతుందన్నారు.

ఇప్పుడు హుబ్లి—గుంతకల్ మధ్య నడుస్తున్న విజయనగర్ ఎక్స్‌ప్రెస్‌కు బెంగుళూరు వరకు పొడిగించబడుతుందని గుంటూరు పోస్టేట మధ్య నడుస్తున్న అమరావతి ఎక్స్‌ప్రెస్ త్వరలో హుబ్లి వరకు పొడిగించబడుతుందని ఆయన తెలిపారు.

అస్సాంలో సమస్యపై ప్రతిష్టంభన త్వరలో తొలగిపోయేసూచన

గౌహతి, మే 27 : అస్సాం ఆందోళనోద్యమ నాయకులకు, ప్రభుత్వానికి మధ్య సమావేశం జరిగే సమయాలు మెరుగుపడ్డాయి.

ఈ సమావేశం ప్రతిష్టంభన తొలగిపోయి సంప్రతింపులు కొనసాగే అవకాశం ఉండగలదని భావిస్తున్నారు. మూడవ వక్తం వారు ఈ సమావేశం కోసం గట్టిగా కృషి చేస్తున్నారు. ఇదిలా ఉండగా అఖిల అస్సాం విద్యార్థి సంఘం నాయకులు తాజా పరిస్థితిని సమీక్ష చేస్తున్నారు. భవిష్యత్ కార్యాచరణపై చర్చించుకుంటున్నారు.

లారీ దూసుకుపోగా ముగురు ఎ. డి. ఎం. కె. నాయకుల మృతి

మధురై, మే 27 : కర్నూల్, దిండిగల్ రోడ్డులో మొన్న రాత్రి ఒక చెట్టు క్రింద నిద్రిస్తున్న అన్నా డి. ఎం. కె. కార్యకర్తలపైకి ఒక లారీ దూసుకుని పోగా వారిలో ముగ్గురు మరణించారు. వీరిలో ఒకరు తిరుచెరిగోడు శాఖ కార్యదర్శి మరొకరు పేరు పి. రైయప్పన్, ఈయనపార్టీ కేంద్ర సమితి సభ్యులు మూడవ వ్యక్తి తిరుంచెగోడు సహకార సంఘం కార్యదర్శి.

వీరు నలుగురు ఇద్దరు కలిసి కారులో వథురైవెడుతున్నారు. పెరుంబద్దలైంది. కారుడ్రయివరు మరొకరుకలసి సమావేశానికి వెళ్లారు. పిగతా ముగ్గురు చెట్టు క్రింద పడుకుని నిద్ర పోయారు. దిండిగల్ నుండి కరూరు వెడుతున్న ఒక లారీ నిద్రిస్తున్నవారి మీదుగా దూసుకుపోయి ఈ దుర్ఘటన జరిగింది. పోలీసులు లారీ కోసం, డ్రయివరు కొన గాలిస్తున్నారు.

హెవ్‌ప్లేట్స్ సంస్థ లాకౌట్

విశాఖపట్నం, మే 27 : ప్రభుత్వరంగం సంస్థ అయి భారత్ హెవీ ప్లేట్స్ వెసెల్స్ సంస్థ నిన్న లాకవుట్ ప్రకటించింది.

జనతా పాలనలో ధరలు పెరగలేదు: వాజపేయి సమర్థన

మధుర, మే 27 : జనతా ప్రభుత్వ హయాంలో ధరలు పెరిగినట్లు అరోపించడంలో అర్థం లేదని, ఇప్పుడు పంచదార కిలో రు. 7.50 అమ్ముతున్నదని,జనతా హయాంలో ఇంత ధర ఎప్పుడూ లేదని భారతీయ

(మిగతా 4వ కాలంలో)

అసెంబ్లీల ఎన్నికలు

861 స్థానాలకు మే 28న పోలింగ్

న్యూఢిల్లీ, మే 27 : ఈ నెల 28న పోలింగ్ జరిగే 861 అసెంబ్లీ నియోజక వర్గాలలో వివిధ పార్టీ ప్రచారం నిన్నటితో ముగిసింది. పలు కోట్ల చాలా ముమ్మరంగా ప్రచారం జరిగింది. అయితే పోలింగ్ జరిగేంత వరకూ ఇంటింటికి ప్రచారమాత్రం కొనసాగుతుంది.

ఈ 861 అసెంబ్లీ నియోజక వర్గాలలోని 11కోట్ల మంది ఓటర్లు అయిదుగురు మాజీ ముఖ్య మంత్రులు, పలువురు సీనియర్ నాయకులు సహా 5920 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని తెల్పనున్నారు.

మే 28న గుజరాత్‌లోని 94 నియోజక వర్గాలలోను, మధ్య ప్రదేశ్‌లోని 13 నియోజక వర్గాలలోను, మహారాష్ట్రలోని 138 నియోజక వర్గాలలోను, రాజస్థాన్‌లోని 105 నియోజక వర్గాలలోను, తమిళనాడులోని 114 నియోజక వర్గాలలోను, యు.పి.లోని 227 నియోజకవర్గాలలోపోలింగ్ జరుగుతుంది.

సర్వీసులో చివరి రోజు

మద్రాసు, మే 27 . నిన్న న్యూటర్స్ పురంవద్ద స్వల్ప ప్రమాదానికి గురి అయిన హైదరాబాద్—మద్రాసు ఎక్స్‌ప్రెస్‌కు ప్రధాన గార్డు అయిన మధుల షరీఫ్, తన సర్వీసులో చివరిరోజున పెద్ద సమస్యను ఎదుర్కోవలసి వస్తుందని అనుకోలేదు. ఆయన భారతీయ రైల్వేలో 36 సంవత్సరాలపాటు పనిచేసి నిన్న రిటైర్‌అయ్యారు. రైలులో నిన్న తన అధికార బాధ్యతలను నిర్వర్తించిన పిదట ఖురాన్‌లోని మొదటి అధ్యాయాన్ని చదువుతుండగా తన బోగీ కుదుపు రావచ్చి ఆటం ఇటువైపుగా ఆగిపోయిందని శ్రీ షరీఫ్ పి. టి. ఐ. విలేకరికి చెప్పారు. తాను వెంటనే క్రిందకి దూకి పట్టాలు తప్పిన బోగీలోని ప్రయాణికులను అదుకోడానికి పరుగెత్తానని ఆయన తెలిపారు. ఆ తర్వాత ప్రమాదం గురించి దగ్గర స్టేషన్‌కు తెలియపరచడం, బోగీ అసలు, రైలుమార్గాన్ని పరిశీలించడం ప్రయాణికులకు స్వాంతన వచనాలు చెప్పడం చేశానని ఆయన అన్నారు. ప్రమాదం విషయంలో తన సర్వీసులో ఇది వెంపటి అనుభవమని, ప్రమాదాన్ని నివారించడంలో అల్లా దయవలనని, తాను ఎల్లప్పుడూ భగవాన్‌ను వెంట ఉంచుకొని, తీరిక చిక్కినప్పుడల్లా ఖురాన్ పఠనం చేస్తానని ఆయన అన్నారు.

రష్యా ఆక్షేపణవల్ల కోట్లరూపాయల పొగాకు ఎగుమతికి ఆటంకం

ఆంధ్రపత్రిక ప్రతినిధి

గుంటూరు, మే 27 : భారత్‌నుంచి సోవియట్ రష్యా దాదాపు 25,000 టన్నుల దొర పొగాకు కిరీదు చెయ్యడానికి మాట లాంచ్చినప్పటికీ నాణ్యత విషయంలో ఒక ఆక్షేపణ తెలిపినందువల్ల కోట్లకొలది రూపాయల విలువచేసే పొగాకును తాము ఎగుమతి చెయ్యగలమా లేదా అని ఇక్కడి ఎగుమతిదారులు ఎదురుచూస్తున్నట్లు అధికార వర్గాలద్వారా సోమవారంనాడు ఇక్కడి తెలియవచ్చింది.

భారత్ నుంచి వస్తున్న వర్జీనియా పొగాకులో క్లోరో ఆర్గానిక్ పెస్టిసైడ్స్ పరిణామం పదార్థం కనిపిస్తున్నదని, అది పుష్ప పొగాకు వినియోగించడం ఆరోగ్యరీత్యా అంతక్షేమకరమైనదిగా కాదని ఈ విషయమై రూడిచేసికొనినదే ఇక ఏ కోటా రష్యకు హోడలలో పంపవద్దని మద్రాసులోని తమ వ్యాపార ప్రతినిధికి సూచించాం సూచించినట్లు వర్తమానం వస్తున్నది. అని అన్నారు. ఎగుమతి దారులు అందుగా నీరసంగా రుపడుతున్నారు. 25,000 టన్నులలో కొంతవరకు అంతకంటే కాదూరులు సుంపి అమ్మకం కుదరలేదు సంపబడింది. అప్పుడు. పండడానికి ఎగుమతిదారులు చిన్న వ్యవసాయదారులు, రైతులు సుంచి సేకరించినవారు, అగ్రిమెంట్ చేసుకుని ఈ పొగాకులో సద్భావంగా [illegible] అరుణంలో [illegible] ఎగుమతి [illegible] పొగాకు [illegible] ఎగుమతి [illegible] సంస్థలు [illegible] పొగాకు [illegible] పెట్టుకుని [illegible] ఎగుమతి [illegible] ఎగుమతి [illegible] ఎగుమతి

తప్పిపోయినాడు

పేరు: యు.అంజిరెడ్డి శేఖర్ 8వతరగతి ఫ్యాసైనాడు. 22వ తేది నుండి ఇంటివద్దనుండి కనిపించుటలేదు. ఏమరుకు ఎవ్వరి అప్పజెప్పినవారికి వారికి నుండి పారితోషికము ఇవ్వబడును.

గుర్తులు: చెవుకి కాడ ఉండును. వయసు: 14 సం॥రాలు, ఎత్తు 4½ అడుగులు. లేలపు పువ్వుల షర్టు, లేత ఎరుపు నిక్కరు.

బాబూ! శేఖర్ నీకోసం బెంగతో అందరూ ఎదురు చూస్తున్నారు. అమ్మ బెంగతో మంచము దిగుటలేదు. ఎప్పుడు ఉన్నను వెంటనే బయలుదేరి రావలెను. డబ్బు కావలసిన లెటరు వ్రాయుటగాని, పోస్ చేయుటగాని చేయవలెను. నీ తండ్రి Y.S.B.N. మూర్తి, C/o ప్రతిభా నిట్టెట్, మాచవరం, విజయవాడ—4.

విజ్ఞప్తి



రాబోవు శాసనమండలి ఎన్నికలలో సెంట్రల్ సర్కార్స్ పట్టభద్రుల నియోజక వర్గమునుండి పోటీ చేయబోవుచున్నాను. పట్టభద్ర ఓటర్లందరూ తమ అమూల్యమైన మొదటి ప్రిఫరెన్సు ఓటును, సహకారమును అందించి యువకుడనైన నన్ను గెలిపించ ప్రార్థన ఓటర్ల ప్రయోజనాల పరిరక్షణకై రాజీ లేకుండా పోరాడగలనని హామీ ఇస్తున్నాను

డా॥ కె.ఎం.పి. రామచంద్రరావు, M.B.B.S.
విజయ నర్సింగ్ హోమ్
కాకినాడ
ఫోను నెం. 4770

సింగర్
మీకు అందజేస్తోంది
3బ్రహ్మాండమైన సదుపాయాలు

ఇప్పుడే సింగర్ వారి మెరిట్ సూయింగ్ మెషీన్ కొనండి. ఆకర్షణీయమైన ఈ లాభాలను అందుకోండి.

65 ముందు తక్కువ చెల్లించే వీలు
వడ్డీ లేదు
(మిగిలిన సొమ్ము 120 రోజులలోగా చెల్లించివేస్తే)
ఉచిత కానుక
(నగదు చెల్లించి కొన్నట్లయితే)

ఈ పథకాలు కొద్ది కాలానికే పరిమితం.
మీకు దగ్గరలోగల సింగర్ షాపునకాని అధికృత డీలర్నుగాని వెంటనే సంప్రదించండి

సింగర్ వారి మెరిట్* సూయింగ్ మెషీన్
కొనడానికి ఇంతకన్న మించిన తరుణం లేదు.
*సింగర్ కంపెనీ ట్రేడ్‌మార్క్

CHAITRA-SM-385 TEL

కేశ సంవర్ధిని
V.V.D కొబ్బరి నూనె
ఆకర్షణీయమైన 2, ½, ¼ కిలోల పాలిథీన్ క్యానులు మరియు బుడ్డీలలోను లభిస్తుంది.
వి.వి. ధనుష్కోడి నాడార్ అండ్ సన్స్ టుటికారన్—628 001
EP.VVD.39

తెనాలి తాలూకా మంచికలపూడి గ్రామంలో అగ్నిబాధితులైన హరిజనులకు కొప్పా ఆంధ్రప్రణాళికాభివృద్ధి సంస్థల అధ్యక్షులు శ్రీ గొల్లపూడి వేదాంతరావు బట్టలు పంచిపెట్టారు. ప్రక్కనున్న వారు తెనాలి రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ బోయిన వెంకటేశ్వరరావు

6 రాష్ట్రాలలో 251 ఎన్నికల కొట్లాటలు: 9 మంది మృతి

న్యూఢిల్లీ, మే 27 : ఈవేళాటికి ఎన్నికలు జరుగనున్న 9రాష్ట్రాలలోఆరింటిలో 251 ఎన్నికల కొట్లాటలు జరిగాయి వాటిలో 9మంది మరణించారు. 63 మంది గాయపడ్డారు.

మరణించిన వారిలో నలుగురు ఉన్నారు. వీరిలో ఇద్దరు బిహారులో నివారు. మిగతా ఇద్దరిలో ఒకరు గుజరాత్, మరొకరు యు. పి. కి చెందిన వారు.

మొత్తం ఎన్నికల కొట్లాటలో 200 ఒక్కతమిళనాడులోనే జరిగాయి. వీటిలో ఎముగ్గురు మరణించగా, ఎనమండుగురు గాయపడ్డారు. ఒరిస్సాలో జరిగిన 21 ఎన్నికల కొట్లాటలో ఒకవ్యక్తి మరణించాడు, 26 మంది గాయపడ్డారు. ఉత్తరప్రదేశ్‌లో మొత్తం 17 కొట్లాటలు జరగగా, ఇద్దరు మరణించారు. ఎనమండుగురు గాయపడ్డారు. బిహార్‌లో 12 సంఘటనలు జరిగి ఇద్దరు అభ్యర్థులు మరణించారు. కొందరు సి. పి. ఐ. కార్యకర్తలు గాయపడ్డారు. గుజరాత్‌లో జరిగిన ఒకేఒక ఎన్నికల కొట్లాటలో పోర్ బందర్ నియోజక వర్గంనుంచి పోటీ చేస్తున్న జనతా అభ్యర్థి మరణించాడు. మధ్యప్రదేశ్‌లో రెండు కొట్లాటలలో 21 మంది గాయపడ్డారు.

పంజాబ్, మహారాష్ట్ర, రాజస్థాన్‌లలో ఎంతో కొట్లాటలూ జరగలేదు.

ఎన్నికల కొట్లాటలలో ఇద్దరు ప్రతిపక్షాలు అభ్యర్థులతోసహా మొత్తం 14 మంది మరణించారని, బి. జి. పి నాయకుడు శ్రీ నానాజీ దేశ్‌ముఖ్ అన్నారు. ఇం॥ం. ప్రధాన కార్యదర్శి ప్రతిపక్షాలు సాగించిన హింసాకాండలో ఏడుమంది యువజన కాంగ్రెస్ నాయకులు మరణించారని చెప్పారు.

సినీనటి సావిత్రిని చికిత్స నిమి తము తరలించే సూచన

బెంగుళూరు, మే 27: అపస్మారకస్థితిలో ఈ నెల 11 న ఇక్కడి బేరింగ్ ఆస్పత్రిలో చేర్పబడిన సినీ నటి శ్రీమతి సావిత్రిని ఎమ్రాసుకు తరలించే సూచనలున్నవి. ఈ పేరకు రేపు నిర్ణయం కాగలదు.

సినీ నటుడు శ్రీ జెమినిగణేశన్ సతీమణి అయిన శ్రీమతి సావిత్రి ఒక సినిమాషూటింగ్ సందర్భంలో ఇక్కడకు వచ్చి పాటాత్మగా అస్వస్థతకు లోనయినారు.

ఆమె ఇంకా అపస్మారక స్థితిలోనేవున్నారని, బేరింగ్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చిన్నయ్య రాత్రి పి. టి. ఐ. ఏజెన్సీకి చెప్పారు.

మామిడి పండ్ల ప్రదర్శన: తిరుపూరు రైతుకు బహుమతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, మే 27: గుంటూరులో ఆదివారం నాడు సమస్త మాయిన రెండవ వ్యవసాయ పారిశ్రామిక ప్రదర్శనలో జరిగిన మామిడిపండ్ల ప్రదర్శనలో ఎక్కువ మామిడిపండ్ల వంటకాన్ని కృషిచేసిన రైతు కృష్ణాజిల్లా తిరుపూరు నివాసి శ్రీ రాంసింగ్ వ్యవసాయ ప్రదర్శన ప్రథమ బహుమతి లభించింది. ఈ వ్యవసాయ ప్రదర్శనలో ఉత్తమమైన సెలివియన్‌గా వ్యవసాయ శాఖవారి సెలివియన్‌కు ప్రథమ బహుమతి లభించింది. ఎగ్జిబిషన్ శ్రీ కృష్ణమూర్తి కలెక్టరు ఆదివారం రాత్రి జరిగిన సభలో బహుమతులు అందజేశారు.

ఐదుగురిలో నలుగురు పాస్ చెవిటి విద్యార్థుల ప్రతిభ

హైదరాబాదు, మే 27 : ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా చెవిటి విద్యార్థులు మామూలు విద్యార్థులతో పాటు 7వ తరగతి పబ్లిక్ పరీక్షలో పాల్గొని ఉత్తీర్ణులయ్యారు.

ఈ సమాచారాన్ని ఆంధ్రప్రదేశ్ చెవిటి పిల్లల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ సి. రామాలింగం తెలియజేశారు.

ఈ సంఘం చాదర్‌ఘాట్ ఆర్మీ బాయ్స్ హైస్కూలు సహకారంతో ఒక సమగ్ర విద్యా పథకం నడుపుతున్నది. ఈ సంఘం ప్రత్యేకంగా చెవుడున్న విద్యార్థులకు మామూలు విద్యార్థులతో కలిసి శిక్షణ ఇస్తారు. ఈ పథకం క్రింద 17 మంది చెవిటి బాలబాలికలు చదువుతున్నారు. వారిలో ఈ సంవత్సరం ఐదుగురు ఎనిమిదవతరగతి పరీక్షకు హాజరు కాగా వారిలో నలుగురు ఉత్తీర్ణులయ్యారు. ఇలా జరగటం ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారి. [పి. వి.]

వ్యాపారంలో మధ్య దళారీల పాత్ర నరికట్టేందుకు కృషి

—మంత్రి శ్రీ గంగారెడ్డి వెల్లడి

ఆకీడు, మే 27: వ్యాపార రంగంలో మధ్యదళారీల పాత్రను తొలగించి, ఉత్పత్తిదారులకీ వినియోగదారులకీ మధ్యగల అంతరాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో వున్నదని పౌర సరఫరాలు మార్కెటింగ్ శాఖామంత్రి శ్రీ పి.గంగారెడ్డి ఆదివారంనాడిక్కడ పేర్కొన్నారు.

ఆకీడులో లక్షరూపాయల వ్యయంతో నిర్మింపబడిన మార్కెట్‌యార్డు కార్యాలయ భవనానికి మంత్రి ప్రారంభోత్సవంచేస్తూ మార్కెట్ యార్డులో నిల్వ చేయబడిన వ్యవసాయోత్పత్తుల మూల్యంలో 60 శాతం అప్పు అడ్వాన్సుగా ఇవ్వబడుతుందనారు.

భూమి గుత్తకు బదులు మార్కెట్ ప్రవేశ పన్ను వసూలు చేయడం సహేతుకమని, ఇది మహాత్మాగాంధి ప్రగాఢ వైఖరికి అనుగుణమని మంత్రి పేర్కొన్నారు.

20 కిలోమీటర్ల పరిధిలో మార్కెట్ యార్డు సదుపాయం రైతులకు వుండేట్లు చూడబడు తుందని ఆయన చెప్పారు.

మార్కెట్ యార్డుల స్థాపన కార్యక్రమం మరుగ్గా కొనసాగేందుకు పరింతగా సిబ్బంది నియామకం జరుగు తుందని శ్రీ గంగారెడ్డి వివరించారు

మార్కెట్ ప్రవేశపన్ను భూమిశిస్తుకంటె తక్కువగానే వుంటుందని మార్కెటింగ్ కమిషనర్ శ్రీ ఎస్.కె. మురళీధరరావుచెప్పారు.

శాసనసభ్యుడు శ్రీ విజయనరసింహరాజు సభకు అధ్యక్షత వహించారు.

తీమవరం వ్యవసాయ మార్కెట్‌కమిటీ స్పెషల్ గ్రేడ్ కార్యదర్శి శ్రీ ఎస్. వి.సుబ్బారావు నివేదిక సమర్పించారు. [స్వ.వి.]

THREE STAR BRAND
SAGOL
(A SUBSTITUTE OF CEMENT)
Mfrs.
JAIN MINERALS & CHEMICALS
168/3 ANOOP NAGAR, INDORE

వెంకట్రామన్, పి. వి. పదవులకు ఎసరు: వాజ్‌పేయి జోస్యం

భరత్‌పూర్, మే 27 : కేవలం అంతకలహాల వల్ల శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ కలలు నెట్టిలో కలిసిపోయాయి. తప్ప ఇతరుల కలలను సౌర్థకం చేయడానికి కాదని భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ అటల్‌బిహారీ వాజపేయీ లెక్కచేయవస్థం చేశారు.

శ్రీ వాజపేయీ జనతాపార్టీ [జె. పి.] ఎన్నికల సభలో ప్రసంగిస్తూ ఈ విషయం తెలిపారు.

రాజస్థాన్‌లో భారతీయజనతాపార్టీ, జనతా పార్టీల మధ్య ఒప్పందం గురించి ప్రస్తావిస్తూ, ఇదు పోరాటం ఢిల్లీలో జరిగింది తప్ప జైపూరులో కాదనీ, నాయకులు పోట్లాడుతున్నారు తప్ప ఇంతవరకెప్పుడూ కార్యకర్తలు పోట్లాడుకోలేదని ఆయన తెలిపారు.

విదేశీ వ్యవహారాల మంత్రిగా శ్రీ పి.వి. నరసింహారావు, ఆర్థిక మంత్రిగా శ్రీ వెంకట్రామన్ చక్కగా తమ విధులను నిర్వహిస్తున్నారని, వారి వారిద్దరంటే శ్రీ సంజయ్ గాంధికి ఇష్టం లేదు కాబట్టి వారికా పదవులు ఎప్పుడో అప్పుడు వుడడం ఖాయమనిఆయన అన్నారు.

పరిహద్దు ప్రాంతాలలో చెలరేగుతున్న ప్రమాద పరిస్థితులను ఎదుర్కోవడానికి రక్షణమంత్రిగా తగు సమర్థత గలవారు కాంగ్రెస్ [ఐ] లో లేకపోతే ప్రతిపక్షాల నుండి తీసుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

గత రెండుస్పర సంవత్సరాలలో జనతా పాలనలో రాజస్థాన్‌కు చేకూరిన ప్రయోజనాలను గురించి ప్రస్తావిస్తూ, ప్రజలంతా తమ కృషిని కొనియాడుతున్నారని ఆయన అన్నారు. [పి.వి.]

ఆర్. ఎస్. ఎస్. పై విమర్శల ఖండన

న్యూఢిల్లీ, మే 27: జనతా పార్టీ హయాంలో ఆర్. ఎస్. ఎస్. జోక్యం కలిగించుకోవడానికి ప్రయత్నించ లేదని భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ అటల్‌బిహారీ వాజపేయీ అన్నారు.

దాదాపు 1951 నుండి రాజకీయాలలో ఉన్నామని, 25 సంవత్సరాల నుండి పార్టీ పెంటులో ఉంటున్నప్పటికీ ఏ నాడు కూడా ఎటువంటి ఆదేశాలు జారీ చేయలేదని ఆయన అన్నారు.

ఇటువంటి ఆరోపణలు నిరాధారం, స్వార్థం ప్రేరేపించినవని ఆయన అన్నారు.

ఆర్. ఎస్. ఎస్. స్వచ్ఛమైన సాంస్కృతిక సంస్థ అని, ఆర్య సమాజం, రామకృష్ణ మిషన్, సనాతన ధర్మసభ వంటి రాజకీయేతర సంస్థల కార్యకలాపాలలో పాల్గొన్నట్లే ఆర్. ఎస్. ఎస్. కార్య కలాపాలలో కూడా పాల్గొనడానికి జనతా పార్టీకి స్వేచ్ఛఉందని ఆయన తెలిపారు. ధర్మయుగ్ హిందీవార పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయం పేర్కొన్నారు. ఆర్. ఎస్. ఎస్. హిందువులకు నిర్దేశించిన సంస్థ అనీ, హిందూ సమాజంలో నెలకొని ఉన్నమూడ నమ్మకాలు, అస్పృశ్యతవంటి వాటిని తొలగించడానికి ఆర్. ఎస్. ఎస్. నిర్మాణాత్మక కార్యక్రమాలను చేపడుతున్నదని ఆయన తెలిపారు.

ఆర్య సమాజం వంటి హిందూసాంస్కృతిక సంస్థ అయితే దీనిపై అందరూ అభ్యంతరాలు ఎందుకు లేవదీస్తున్నారన్న ప్రశ్నకు సమాధానమిస్తూ, జె. ఎం. పి. ఎన్‌క్రిపియన్ సంస్థ సభ్యులు జనతా పార్టీ సభ్యులు కావచ్చుననీ అకాలీదల్ సభ్యులు కేవలం సిక్కులైనప్పటికీ జనతా పార్టీతో ఎన్నికల ఒప్పందం కుదుర్చుకున్నారని, చూడబోతే హిందూ సంస్థతోనే వారికి పడదల్లేఉందని దీని మీద మాత్రం అభ్యంతరం ఎందుకు లేవదీయాలని ఆయన జనతా పార్టీని సూటిగా ప్రశ్నించారు.

జనతా పార్టీ ఆవిర్భవించే సమయంలో ఆర్. ఎస్ ఎస్. సభ్యత్వం పై వివాదం లేపిన పక్షంలో పార్టీను డి విడివడి బయటి నుంచి సుద్దతు విస్తామని స్పష్టం చేశామని అప్పుడు అందరూ ఆమోదించారని ఆయన తెలిపారు.

ఆర్. ఎస్. ఎస. రాజకీయ పార్టీ కానీ, అధికారాన్ని, రాజకీయాలను అది అతీతమనీ, ఎన్నికలలో పాల్గొనబోదని, అందువల్ల సభ్యత్వం పై అభ్యంతరం లేవదీయ దానికి వీల్లేదని ఆయన తెలిపారు.

ఆర్ ఎస్.ఎస్. వారు అత్యవసర పరిస్థితి అత్యాచారాలకు గురై సహించారనీ అత్యాచారాలను వ్యతిరేకిస్తూ పోరాటం సాగించారనీ తమ శక్తినంతా వెచ్చి 1977 ఎన్నికలలో జనతా పార్టీకి విజయంచేకూర్చి పెట్టారని, ఆయన తెలిపారు.

—:—

ఆంధ్ర యూనివర్సిటీ వారి బి. ఇడి. కరస్పాండెన్సు కోర్సు

విశాఖపట్నం, మే 27 : 1980—81 విద్యా సంవత్సరం నుంచి పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు బి. ఇడి. కరస్పాండెన్సు కోర్సు పారంభిస్తారు. కరస్పాండెన్సు కోర్సుల స్కూలు ద్వారా దీనిని ప్రారంభించడానికి విశ్వవిద్యాలయం సిండికేటు అనుమతి నిచ్చింది.

ఆధ్యయన బోర్డు వారు కూడా పరిశీలించి ఆమోదించారు.

పెండ్లికి ముందు - తర్వాత

వ్యక్తిగత గుప్తరోగములకు కాస్త్రీయమైన చికిత్స, జీవితంలో ఆరోగ్యమునకు, యౌవ్వనమునకు ఉత్తమ చికిత్స చేయబడును. 30 సం. అనుభవంగల భారతప్రఖ్యాతస్పెషలిస్ట్
Dr. RAI (Govt. Regd)
సమయం: ఉ. 8 గం. నుండి 1 గం వరకు, సా. 4 గం. నుండి రా. 9.30 గం. వరకు: ఆదివారము: సెలవు లేదు. ఫోన్: 74658
రాయ్ మెడికల్ హాల్
ఆంకార్ టాకీస్ ఎదురుగా
గాంధీనగర్, విజయవాడ-3.

నిర్యాణము
శ్రీ పోలనరపు విరభద్రయ్యగారు

జనవరి 1875 మరణం: 1980

ది.22.5.80గురువారం రాత్రి 8గం.కు స్వర్గస్థులైరి. పెద్దకర్మ ది 1.6.80ఆదివారంనాడు కృష్ణాజిల్లా పెద్దపారుపూడిలో జరుపబడును. కావున తెలియపర్చుడమైనది.

ఇట్లు,
అల్లుడు:
వీరమాచనేని కృష్ణప్రసాద్
కుమార్తె:
వీరమాచనేని రుక్మిణీకస్తూరిదేవి

ఆంధ్ర సచిత్ర
వారపత్రిక చదవండి

ANAND ASAHI WATER METER
Engineers all over the world recommend it.
● FIRST to get ISI mark
● FIRST to be exported from India

Manufacturers
ANAND WATER METER MFG. COMPANY (PRIVATE) LIMITED
M.G.Road, Cochin 682 011
Stockists
విజయవాడ: ★ ఈశ్వర్ ట్రేడింగ్ కంపెనీ
★ రామ్ కాటిరు,
★ శ్రీపాయిరంగ ఇంజినీరింగ్ కంపెనీ
విశాఖపట్నం ★ యునైటెడ్ పోర్స్ వేర్ కాంట్రాక్షన్
కడప జిల్లా ★ వెంకటేశ్వర ఎలెక్ట్రికల్ & జనరల్ స్టోర్స్,
కర్నూలు: ★ ఈపూరు శేషపట్టెట్టి

రేపే విడుదల!
(శుక్రవారం ఆటతో ప్రారంభం)
ఈ దిగువ కేంద్రములలో...

విజయవాడ	...	శైలజ (ఏ.సి.)
గుంటూరు	...	బాస్కర్ డీలక్స్
నెల్లూరు	...	రంగమహాల్
నెల్లూరు	...	శేష్ మహల్
విశాఖపట్నం	...	నవరంగ్ థియేటర్
విశాఖపట్నం	...	శ్రీ సూర్య
రాజమండ్రి	...	కుమారి పిక్చర్ ప్యాలెస్
కాకినాడ	...	క్రౌన్ టాకీస్
తెనాలి	...	గెయిటీ థియేటర్
విజయనగరం	...	శ్రీ కృష్ణ సినిమా
ఏలూరు	...	శ్రీ రమా మహల్
భీమవరం	...	సత్యనారాయణ టాకీస్
మచిలీపట్నం	...	కృష్ణకిషోర్
తాడేపల్లిగూడెం	...	వెంకట్రామ థియేటర్
అమలాపురం	...	కమలేశ్వర టాకీస్
హైదరాబాద్	...	సుదర్శన్ 70 MM (ఎయిర్‌కూల్డ్)
హైదరాబాద్	...	వికాంతి ఎయిర్‌కూల్డ్

[రోజూ ఉదయం 11-15 గం॥కు]

సికిందరాబాద్	...	అలంకార్
వరంగల్	...	గిరిజపిక్చర్ ప్యాలెస్ ఎయిర్‌కూల్డ్

[వారం భ చిత్రం]

ఖమ్మం	...	కిన్నెరసాని
నిజామాబాద్	...	జయలక్ష్మి
కరీంనగర్	...	వెంకటేశ్వర
తిరుపతి	...	వెంకటేశ్వర టాకీస్
చిత్తూరు	....	పతాప్ టాకీస్



నేడే విజయవాడ శైలజ (ఏ.సి) లో రు. 4—00 ల క్లాసుకు 29, 30, 31, 1 తేదీలకు అన్నిఆటలకు ఉదయం 10 గం.నుండి 11 అం.వరకు అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును.